నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శనివారం 22 నవంబర్ 2025 13 పేజీలు
సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి





# రిజర్వేషన్ మారేనా..
# అదృష్టం కలిసొచ్చేనా... !!!

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

రాబోయే పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలు మొదలయ్యాయి. ముఖ్యంగా రిజర్వేషన్ల పునర్విభజన, ముగ్గురు పిల్లల నిబంధన రద్దు, డిసెంబర్ రెండో వారంలోనే ఎన్నికలు జరిగే అవకాశాలు వంటి అంశాలు ఆశావహుల్లో కొత్త ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఈసారి 50 శాతం రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు జరిగే అవకాశాలు ఉండగా, బీసీ రిజర్వేషన్లు తగ్గే సూచనలు, జనరల్ కోటా పెరిగే అవకాశాలు రాజకీయ సమీకరణాలను పూర్తిగా మార్చేలా కనిపిస్తున్నాయి.సాధారణంగా రిజర్వేషన్ల రోటేషన్ ప్రతి ఎన్నికల ముందు కీలకంగా మారుతుంది. ఈసారి అనేక తర్జనభర్జనల తర్వాత రిజర్వేషన్ల మార్పులు జరుగుతుండటంతో అనేక గ్రామాల్లో రాజకీయ సమీకరణాలు తారుమారు కావచ్చు. ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్‌లో పోటీకి సిద్ధమైన అనేక ఆశావహులు కొత్త రోటేషన్ వల్ల తమ గ్రామం జనరల్ కోటా లేదా ఇతర విభాగాలకు మారే అవకాశం ఉందని ఆందోళన చెందుతుండగా, మరికొందరికి మాత్రం ఇదే మార్పులు రాజకీయంగా అవకాశాల కిటికీ తెరుస్తున్నాయి.

- 50శాతం రిజర్వేషన్లతో సర్పంచ్ ఎన్నికలు
- తగ్గనున్న బీసీ రిజర్వేషన్లూ...
- పెరగనున్న జనరల్ కోటా...
- డిసెంబర్ రెండో వారంలో ఎన్నికలు...??
- ఆశావహుల్లో చిగురించిన ఆశలు
- ముగ్గురు పిల్లల నిబంధన రద్దు..

2లో

కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా
శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ

## ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆరంభం..

- మహాత్మానగర్లో శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ఊరేగింపు..
- ప్రతిష్ఠ మహోత్సవ వేడుకల కోసం విచ్చేసిన శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి

**సూర్య తిమ్మాపూర్** 2లో





## అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

- కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నాం - సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి
- ఎల్ ఎం డి జలాశయంలో చేప పిల్లల విడుదల

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని, ఇందు కోసం నిరంతరం కృషి చేస్తున్నామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.జిల్లా మత్స్యశాఖ ఆధ్వ ర్యంలో లోయర్ మానేరు జలా శయంలో 100% రాయితీతో ఉచిత చేప పిల్లల విడుదల కార్యక్రమం శుక్రవారం (మిగతా 2లో)



## ఉండేడలో గ్రామ పరిపాలన అస్తవ్యస్థం ?



- పర్యవేక్షణ చేయని పెద్ద సారు(ఎంపీడీవో )
- పట్టించుకొని కార్యదర్శి ?
- కుక్కలకు ఆవాసంగా పంచాయతీ కార్యాలయం

**సూర్య ఎండపల్లి** 8లో

# రిజర్వేషన్ మారేనా... అదృష్టం కలిసొచ్చేనా...!!!

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

ఇక ముగ్గురు పిల్లల నిబంధన రద్దు చేయడంతో ఇప్పటివరకు పోటీ నుంచి తప్పుకున్న పలువురు నేతలకు మరోసారి అవకాశం లభించినట్లైంది. ఈ నిబంధన తొలగింపుతో గ్రామీణ ప్రాంతాల్లో పోటీదారుల సంఖ్య పెరగటం ఖాయం. రాజకీయంగా తిరిగి రాణించాలని చూస్తున్న ఆశావహుల ఇది పెద్ద ఊతమవుతోంది. ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాల్సి వస్తే సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు గతంలో మాదిరిగా 50 శాతనికి మించకుండా బీసీలకు 22.79 శాతం. ఎస్సిలకు 20.53 శాతం అలాగే ఎస్టీలకు 6.68 శాతం ఉండేలా జాబితాను సిద్ధం చేసి వెళ్లాల్సి వస్తుంది అలా వెళ్లాల్సి వస్తే దాదాపు 19.21 శాతం ఓసి జనరల్ రిజర్వేషన్ కు మరే అవకాశాలు ఉన్నందున ఇపుడైనా కలిసి వస్తుందేమో అని ఆశావహులు సంతోష




పడుతున్నారు. బీసీలకు కేటాయించిన స్థానాల్లో మార్పులు జరగనుండగా...ఓసి జనరల్ కోటలో మార్పులు వచ్చే అవకాశాలు ఉండడంతో ఆశా వహులు ఆశల పల్లకిలో ప్రయాణిస్తూ మరొక సారి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇక డిసెంబర్ రెండో వారంలోనే ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నట్లు వెలువడుతున్న సమాచారం నేపథ్యంలో అన్ని పక్షాలు తమ తమ బడులు బలోపేతం చేసుకోవడానికి సిద్ధమవుతున్నాయి. కొత్త రిజర్వేషన్ చార్ట్ బయటపడే వరకు వేలాది మంది ఆశావహులు కాళ్లు మోపక కూర్చు న్నా, ఏ మార్పు వచ్చినా పోటీ తప్పదనే స్పష్టతతో పరోక్ష ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నారు. గ్రామ స్థాయిలో ప్రజాస్వామ్యం పండగగా జరిగే సర్పంచ్ ఎన్నికలు ఈసారి రిజర్వేషన్ మార్పులు, కొత్త నిబంధనలు, రాజకీయ సమీకరణాలతో మరింత ఆసక్తికరంగా మారబోతున్నాయి. రోటేషన్‌గా వచ్చే అవకాశం తమ దిశగా మొగ్గుచూపు తుందేమో అన్న ఆశతో ఆశావహులు ఎదురు చూస్తుండగా, ఈసారి రిజర్వేషన్ గాలి ఎటు వీచుతుందో రాజకీయ వర్గాల దృష్టంతా అక్కడికే నిలిచిపోయింది.

## కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామిదేవాలయ

# ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఆరంభం..

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్( ఎల్ ఎం డి) గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ పుణ్యక్షేత్ర ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు శుక్రవారం రోజున కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా ప్రారంభ˜మయ్యాయి. శ్రీ అయ్యప్ప స్వామి, గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ, విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా శాస్త్రోత్తకంగా పూజలు నిర్వహించి , ఆయా విగ్రహాలతో మహాత్మా నగర్ గ్రామంలో భారీ ఊరేగింపు చేపట్టారు. అయ్యప్ప నామ స్మరణతో , అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తజనుల సందడి మధ్య దేవత విగ్రహాల ఊరేగింపు కన్నుల పండుగగా కొనసాగింది. అలాగే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్ఠా మహాకుంభాభిషేక మహోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున



ఉదయం 8:30 గంటల నుండి మంగళ వాయిద్యము, చతుర్వేదముల స్వస్తి, పుణ్యాహవాచనము, ఆచార్యది రుత్విక్ వర్ణములు, యజ్ఞశాల ప్రవేశము, యజ్ఞశాల సంస్కారము, నవగ్రహ, మాతృక, యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల దేవతా స్థాపనములు, హోమ కుండ సంస్కారము, అగ్ని ప్రతిష్ట ప్రధాన దేవతా హోమములు,



సాయంత్రం 4:30 గంటల నుండి గణపతి, నవగ్రహ, ప్రధాన దేవత మూర్తుల, మూల మంత్ర వాహనములు, పంచగ వ్యాధి వాసపూర్వక జలాది వాసము, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగముల కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ భారతీయ స్వామి ప్రతిష్ట మహోత్సవ వేడుకల కోసం శుక్రవారం మధ్యాహ్నం మహాత్మ నగర్ విచ్చేశారు. శుక్రవారం రోజున ప్రారంభమైన వైధిక కార్యక్రమాలు వేదమూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. గురు స్వామి కావేటి పరమేశ్వర స్వామి , ఆలయ కమిటీ నిర్వాహకులు , అయ్యప్ప భక్తులు , మహాత్మ నగర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల కోసం తరలివచ్చిన అయ్యప్ప భక్తులు, ప్రజలకు అన్న ప్రసాద వితరణ , అల్పాహారం ఏర్పాటు చేశారు.

## అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)



నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు సుడా చైర్మన్ కోమటిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరై జలాశయంలో చేప పిల్లలు విడుదల చేశారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రూ. 2 కోట్ల 18 లక్షల వ్యయంతో 2 కోట్ల 20 లక్షల చేప పిల్లలను చెరువులు, కుంటలు జలాశయాల్లో విడుదల చేస్తున్నామని అన్నారు. 80 నుండి 100 ఎంఎం సైజు గల ఈ చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా సుమారు 2500 మంది మత్స్యకారులు ప్రత్యక్షంగా, 1300 మంది పరోక్షంగా జీవనోపాధి పొందుతారని తెలిపారు. ఎల్ఎండిలో 30 లక్షల చేపలను విడుదల చేస్తున్నామని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రభుత్వం కుల వృత్తులను ఆదరిస్తూనే ఉందని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో మత్స్యశాఖ కాంట్రాక్టర్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసేలా కృషి చేస్తామని అన్నారు. మత్స్యకారుల సొసైటీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తామని తెలిపారు. అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన మత్స్య కార్మికుని కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును అందజేశారు. జిల్లాలో మొట్టమొదటగా మహిళా మత్స్యకార్మిక సహకార సంఘం ఏర్పాటు చేసినందున వారికి రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందజేశారు. మత్స్య కార్మిక సంఘంలో సభ్యత్వం తీసుకున్న వారికి సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య కార్మిక సంఘం చైర్మన్ పిట్టల రవీందర్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, మత్స్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయభారతి, మత్స్య కార్మిక సహకార సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి డిసిసి గా బి.రాం రెడ్డి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణలో భారీగా ఐపీఎస్ లను బదిలీ చేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 32 మంది ఐపీఎస్ లను బదిలీ చేశారు. రామగుండం కమిషనరేట్ పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా బి. రామ్ రెడ్డి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సిఐడి ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న రామ్ రెడ్డిని పెద్దపల్లి డిసిపిగా బదిలీ చేశారు.

## గడ్డి మందు తాగి వృద్ధ మహిళ మృతి

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని మెట్ పల్లి గ్రామంలో వృద్ధ మహిళ గడ్డి మందు సేవించి మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఉడుత కనకమ్మ (70) అనారోగ్యంతో బాధపడుతూ జీవితం పై విరక్తి చెంది ఉదయం సుమారుగా 10.30 గంటలకు ఇంట్లోనే గడ్డి మందు తాగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పరిస్థితి విషయించి ఆమె అక్కడికక్కడే మరణించింది. మృతురాలి కుమారుడు ఉడుత సంపత్ ఫిర్యాదు మేరకు కేశవపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కాగా కనకమ్మకు ముగ్గురు కుమారులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే ప్రథమ లక్ష్యం

**- సీపీ గౌష్ ఆలం - వాగీశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన**

**- రాజీవ్ రహదారి, రేణికుంట తదితర 'బ్లాక్ స్పాట్'ల పరిశీలన**

**సూర్య కరీంనగర్**

రోడ్డు ప్రమాద రహిత కరీంనగర్ సాధనే లక్ష్యంగా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని కరీంనగర్ పోలీస్ కమిషనర్గౌష్ ఆలం, ఐపీఎస్ తెలిపారు. ఈ రోజు కరీంనగర్ వాగీశ్వరీ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని, రోడ్డు ప్రమాదాలు జరిగే కారణాలు మరియు వాటి నివారణ మార్గాలపై విద్యార్థులకు, సిబ్బందికి సమగ్ర అవగాహన కల్పించారు. యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు, ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని సీపీ సూచించారు.






**- బ్లాక్ స్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన:**

ప్రమాదాల నివారణలో భాగంగా సీపీ ఇటీవల రాజీవ్ రహదారి,



రేణికుంట, నుస్తులాపూర్, కొత్తపల్లి మరియు అల్గునూరు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. గతంలో ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లిన 'బ్లాక్ స్పాట్' (Black Spots) లను స్వయంగా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదాలకు గల సాంకేతిక కారణాలను విశ్లేషించి, తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో ఆయా చోట్ల ప్రమాదాలు పునరావృతం కాకుండా తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్, ఎల్.ఎం.డి. ఎస్సై శ్రీకాంత్, గన్నేరువరం ఎస్సై నరేందర్ రెడ్డి కళాశాల యాజమాన్యం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 22 నవంబర్ 2025




# అర్హులందరికీ ఇందిరా మహిళా చీరలు అందిస్తాం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- వేములవాడ, చందుర్తి మండలాల్లో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం**

**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సూర్య చందుర్తి**

అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.చందుర్తి మండల కేంద్రంతోపాటు మల్యాల గ్రామాల్లో మహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో అర్హులైన 55 మంది లబ్ధిదారులకు 55 లక్షల విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని, జిల్లాలో చీరలు పంపిణీ మొట్టమొదట మల్యాల గ్రామం ఎంపిక చేసుకున్నామని తెలిపారు. చందుర్తి-మోత్కురావు పేట రోడ్డు నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు.



**- వస్త్ర పరిశ్రమ సాధికారత... మహిళా ఆత్మగౌరవానికి ప్రతీక**

ఇందిరా మహిళా చీరల ఉత్పత్తి ఆర్డర్లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సాధికారతకు ఉపయోగ పడుతుందని, మహిళల ఆత్మగౌరవానికి తోడ్పడుతుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన మహిళలకు అందజేసే చీరలు జిల్లాలో ఉత్పత్తి కావడం ఎంతో సంతోషంగా ఉందని, 32 జిల్లాల నుంచి ఎస్‌హెచ్‌జీల బాధ్యులు వచ్చి చీరల తయారీ విధానం, దశలు, రంగులు, నాణ్యత చూసి ఆనందం వ్యక్తం చేశారని పేర్కొన్నారు.ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం లిమహిళా ఉన్నతి.. తెలంగాణ ప్రగతిలి పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. మహిళల ఆర్థిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి అనే ఉద్దేశ్యంతో ప్రతి ప్రభుత్వ పథకంలో వారిని భాగస్వామ్యులను చేస్తుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన, మరమ్మత్తుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని, ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తుందని, కొనుగోలు కేంద్రాలు, ఇతర వ్యాపారాలకు అవకాశం కల్పించిందని తెలిపారు. ఎస్ హెచ్ జీ ల్లో ప్రస్తుతం 18- 59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15-18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని, ఇప్పటిదాకా 117 మందికి రూ. రెండు లక్షల వరకు రుణ బీమా, ఐదుగురికి రూ. 10 లక్షల చొప్పున ప్రమాద బీమా మంజూరు చేసిందని వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 5560 మంది ఎస్‌హెచ్‌జీల్లో చేరారని తెలిపారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తలతోపాటు ఇప్పుడు ఎస్ హెచ్ జీ సభ్యులకు యూనిఫాం చీరలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, తహసీల్దార్ భూపతి తదితరులు పాల్గొన్నారు.

## చలికాలంలో కనివిందు చేస్తున్న "పచ్చటి తోరణం"

**సూర్య, ముస్తాబాద్**



మండలంలోని పోతుగల్ ఆవునూర్ రోడ్డు రహదారి మధ్యలో రోడ్డుకి ఇరువైపులా దారి పైన పచ్చని ఆకులు,పొదలతో ఏర్పాటు చేసిన చెట్లు "పచ్చటి తోరణ"రూపంలో ప్రయాణికులను కనివిందు చేస్తున్నాయి.ఈ రహదారి కిందికి ప్రయాణికులు వెళ్తుంటే గృహలోకి వెళ్తున్న అనుభూతిని కలిగించే విధంగా ఉంది.ఈ పచ్చటి తోరణం మనకి ప్రకృతిలో ఓ సాంత్వనను,స్ఫూర్తిని ఇస్తుంది.ఇది ప్రయాణికులను ఆ దారిలో మళ్లీ మళ్లీ వెళ్ళాలనే కోరిక కలిగించే శక్తిని కలిగి ఉంది.ఆ దారి క్రిందకి వెళ్ళినప్పుడు సౌకర్యంగ ఈ ప్రకృతి సుందర దృశ్యం ప్రయాణికులను ఆకర్షించి ఆగిపోమంటుంది.పచ్చటి తోరణం, ప్రకృతి శాంతి, సౌందర్యాన్ని ప్రతిబింబిస్తుంది.

## కొనుగోలు కేంద్రాల్లో లారీలు అందుబాటులో ఉండాలి

**- అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**సూర్య, తంగళ్లపల్లి**

తంగళ్ళపల్లి మండలంలోని తాడూర్, పాపయ్యపల్లి, ఓబులాపూర్, సారంపల్లి, రాళ్లపేట, కస్బేకట్కూర్, చీర్లవంచ గ్రామాల్లో ఏర్పాటు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఆయా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కుప్పలు,వసతులు పరిశీలించి పలు సూచనలు చేశారు.ధాన్యం తేమ శాతం, కొనుగోళ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు.కనీస వసతులు కల్పించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం తరలించేందుకు కేంద్రాలకు లారీలను ఎప్పటికప్పుడు అందుబాటులో పెట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పరిశీలనలో తహసీల్దార్ జయంత్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఇన్నోవేషన్ మేళాలో రుద్రంగి విద్యార్థి ప్రతిభ

**సూర్య రుద్రంగి**



రుద్రంగి మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి వై.హరిహరన్ (9వ తరగతి) రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఇన్నోవేషన్ మేళా ఉత్తమ ప్రతిభ కనబరచి ద్వితీయ స్థానం సాధించడంతో వారిని ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, డైరెక్టర్లు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడుతూ జిల్లా స్థాయి సైన్స్ ఫెర్ లో దాదాపు 90లకు పైగా ప్రదర్శనలో రుద్రంగి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థి హరిహరన్ ప్రదర్శన ఉత్తమ ప్రతిభ కనభరిచి జిల్లా అధికారుల చేతుల మీదుగా మెమోంటో, ప్రశంస పత్రం అందుకోవడం సంతోషకరమన్నారు. స్కూల్ విద్యార్థి హరిచరనన్ను కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్‌లు అభినందించి 2వేల రూపాయల బహుమతిని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ఇల్లంతకుంటకు ఎమ్మెల్యే కవ్వంపల్లి రాక

**సూర్య, ఇల్లంతకుంట**

నేడు శనివారం ఇల్లంతకుంట మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ, ఇంచార్జీ జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్‌లు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోమటిరెడ్డి బాస్కర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి కార్యక్రమం ద్వారా ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపి ణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, కలెక్టర్‌ల హాజరువుతున్నట్లు తెలిపారు. సమావేశానికి మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఇల్లంతకుంట మండలానికి 11,520 చీరలు

**సూర్య, ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలానికి ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా 11,520 చీరలను పంపిణీ చేసినట్లు ఐకెపి ఎపిఎం లత మంగేశ్వరి శుక్రవారం తెలిపింది. నేడు మండల కేంద్రంలోని రైతు వేదికలో మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ చేతులమీదుగా మహిళలకు అందజేసే కార్యక్రమం వుంటుందన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, డిఆర్డీఓలు పాల్గోనునున్నట్లు తెలిపింది.

## హాస్టల్ విద్యార్థులకు గిఫ్ట్ ఎ స్మైల్

**సూర్య సిరిసిల్ల టౌన్**



చలి తీవ్రత పెరగడంతో ప్రభుత్వ హాస్టళ్లలో ఉన్న విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో మాజీమంత్రి,సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఆదేశాలతో గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా శుక్రవారం దుప్పట్లను పంపిణీ చేశారు.చలి తీవ్రతతో ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని సుందరయ్య నగర్ షెడ్యూల్ కులాల వసతి గృహంలో విద్యార్థులకు బిఆర్ఎస్ నాయకులు దుప్పట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్, 22వ వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి మధు, టీఆర్ఎస్ కార్మిక విభాగ జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్,నాయకులు బత్తుల రమేష్, అరికెల వినయ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్లాంకెట్ల పంపిణీ

**సూర్య ముస్తాబాద్**



చలి తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ముస్తాబాద్ మండలంలోని పోతు గల్ ఎస్సీ హాస్టల్లో సిరిసిల్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కేటీ రామారావు ఆదేశాల మేరకు గిఫ్ట్ స్మైల్ ఏ భాగంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 62 విద్యార్థులకు బ్లాంకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్, ముస్తాబాద్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య, ముస్తాబాద్ మండల బిఆర్ఎస్వి అధ్యక్షులు నవాజ్, పోతుగల్ గ్రామ శాఖ అధ్యక్షులు రేపాక బాల్ నర్స్,కారుంగుల వెంకటరావు,మాజీ పట్టణ అధ్యక్షులు గూడూరి భరత్, గీసా శంకర్, అది శేఖర్, విజధర్,జాహింగిర్,బిఆర్ఎస్వి నాయకులు ప్రశాంత్, అజయ్, రంజిత్, కొల్లూరి మహేష్, రమేష్ బాబు, పుల్లూరు శ్రీనివాస్, శ్రీనివాస్ సత్యం బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ డ్రైవర్ యజమానులతో సమావేశం ఎస్సై

**సూర్య బోయిన్పల్లి**



మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నడిచే ట్రాక్టర్ వాహనాల డ్రైవర్లు యజమానులను బోయినపల్లి ఎస్సై రమకాంత్ గ వారితో సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాక్టర్‌లకు సంబంధించిన అన్ని చట్టబద్ధమైన పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని, డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్సుతోనే వాహనాలు నడపాలని, రోడ్లపై ట్రాక్టర్లను అధిక వేగంతో నడపకూడదని, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేస్తే ప్రజల ప్రాణాలకు ప్రమాదమవుతుందని హెచ్చరించి, ట్రాఫిక్ నియమాలు పాటించాలని అవగాహన కల్పించారు.ట్రాక్టర్ల డ్రైవర్లు యజమానులు పాల్గొన్నారు.

## వసతి గృహ విద్యార్థులకు దుప్పట్లు అందజేత

**- న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహ విద్యార్థులకు 76, అలాగే ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులకు 69 గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా దుప్పట్లను న్యాప్స్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. కొండూరు మాటాడుతూ... చలికాలం కావడంతో విద్యార్థులకు దుప్పట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, నాయకులు గంధ్యాడపు రాజు దయాకర్ రావు, ఎగదండి స్వామి, రెడ్డి మల్ల రాజనర్సు, గోగు లింగం యాదవ్, దేవేందర్, ఎడబోయిన రత్నాకర్, నాగరాజుగౌడ్ ముచ్చర్ల మల్లేశం యాదవ్, వహీద్, పిట్ల బాబు బండ రమేష్ దోసల శంకర్ మిను కొత్తపల్లి శ్రీనివాసులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

జగిత్యాల

శనివారం 22 నవంబర్ 2025 4


# గుడ్ మార్నింగ్ కోరుట్ల కార్యక్రమంలో ఎమ్మెల్యే

**సూర్య కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని 2వ వార్డు హాజీపూరా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ వార్డులోనిడ్రైనేజీ,రోడ్లు,శానిటేషన్ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.మొన్న మంజూరైన నిధులలో భాగంగా వార్డుల్లో అవస రమైన పనులకు ప్రత్యేకంగా నిధులు కేటాయిం చాలని మున్సిపల్ డీఈ, కమిషనర్‌లను ఎమ్మెల్యే ఆదేశించారు.వార్డు ప్రాంతం ఎల్లప్పుడూ పరిశు భ్రంగా ఉండేలా రోజువారీ శుభ్రత చర్యలను మరింత బలోపేతం చేయాలని వార్డ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజ



లతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని త్వరిత పరిష్కారం కల్పిస్తామని హామీ ఇచ్చారు. 2వ వార్డులో పెండింగ్‌లో ఉన్న చిన్నపాటి పనులు కూడా వెంటనే పూర్తి చేసేలా తక్షణ ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు పట్టణ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ ప్రెసి డెంట్ సయ్యద్ ఫహీమ్, 2వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వాషిక్ రహమాన్,ఎండీ తహసీర్, ఎండీ అభిద్,ఆనంద్,ఎండీ అస్లాం,ఎండీ అజ్మత్, ఎండీ ఇమ్రాన్,ఎండీ ఇలియాస్,ఖలీల్, యూసుఫ్ అలీ,ఎండీ. షెహబాజ్ అలీ, నసీర్,మసూద్,అలీమ్, ఎండీ.షోయబ్ అలీ, బుర్హాన్, రాయన్, ఒసామా, ఆరిఫ్,ఉమర్,సుఫియాన్,జావీద్,వాజీద్, మునీర్, అఫ్రోజ్, చాంద్,ఖమ్మీర్,అల్మాస్, సమీర్, మున్సి పల్ సిబ్బంది వార్డు ప్రజలు, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలపై కలెక్టర్‌కు టిడబ్ల్యుజెఎఫ్ వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యు జెఎఫ్) రాష్ట్ర అడ్-హాక్ కమిటీ పిలుపు మేరకు, జిల్లాలోని జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యల పరి ష్కారం కోసం, జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి కరుణా కర్ రావు జిల్లా కార్యదర్శి తరల్ల అతిక్ నేతృ త్వంలో ఫెడరేషన్ ప్రతినిధులు కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. అర్హులైన జర్నలిస్టులం దరికీ తక్షణమే ఇళ్ల స్థలాలను కేటాయించాలని, నివేశన స్థలాలు లేని వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.



అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను సరళతరం చేసి, జాప్యం లేకుండా అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు గుర్తింపు కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశా రు. విధి నిర్వహణలో రిస్క్ ఉన్న జర్నలిస్టుల కోసం ప్రత్యేక హెల్త్ స్కీమ్‌ను బలోపేతం చేయా లని, పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య బీమా క్లెయిమ్ లను వేగవంతం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు ఆర్థికంగా ఇబ్బం దులు పడుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సత్వరం అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి కరు ణాకర్ రావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు సామ జీవన్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పైడిమల్ల రాజు, కుశనపెల్లి రాజేందర్, జిల్లా నాయకులు అక్కిన పెల్లి బాబు,అల్లకొండ సుధాకర్, కంటే ప్రశాంత్, గజభింకర్ నవీన్,బెజ్జరపు శివరాం,బత్తిని అంజ య్యతో పాటు జిల్లాకు చెందిన జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**- మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి**

**సూర్య పెగడపల్లి**

పద్దెనిమిది సంవత్సరాల వయసు నిండని పిల్లలకు బాల్య వివాహాలు చేస్తే చట్టరీత్యా నేరమని మల్యాల సిడిపిఓ వీరలక్ష్మి అన్నారు. మండలంలోని వెంగలా యిపేట, ల్యాగల మర్రి, ఏడు మోటాలపల్లి, కీచులాటపల్లి, ఎల్లాపూర్, లింగా పూర్, అయితుపల్లి గ్రామాల్లో శుక్రవారం గ్రామాల్లో బేటి పడావో బేటి బచావో, మత్తు పదార్థాలు,సైబర్ నేరాలు,బాల్యవివాహాలపై అవగాహన సదస్సులు నిర్వ హించారు. ఈ సందర్భంగా సంబంధితశాఖ అధికారులు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందన్నారు. బాలికలను చదివించి విద్యావంతులను చేసి, ఉన్నత లక్ష్యాల వైపు నడిపించి,మగవారితో సమానంగా సమాజంలో ఎదగాలని అన్నారు. తల్లులకు, కిశోర బాలికలకు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహా లు చేసుకున్నట్లయితే ఎలాంటి శిక్షలు పడతాయో తెలియజేశారు. గ్రామాల్లో బాలికల రక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. బాల్యవివాహాలు లేని భారతదే శము కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సుభద్ర, మహిళా సాధికారత సిబ్బంది, స్వప్న, గౌతమి,హేమ పాల్గొన్నారు.



## పెగడపల్లి మాజీ ఎంపీపీని పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా పెగడ పల్లి మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తాటి పర్తి కరుణాకర్



రెడ్డిని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ శుక్రవారం పరామ ర్శించారు.కరుణాకర్ రెడ్డికి ఇటీవల బోన్ ఫ్యాక్చర్ కాగా హైదరాబాద్ ప్రయివేట్ ఆస్పిటల్లో ఆపరేషన్ చేసుకుని జగిత్యాలకు వచ్చారు.విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపి వంశీకృష్ణ శుక్రవారం జగిత్యాలలోని కరుణా కర్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు.ఈ కార్యక్రమంలో బతికేపల్లి మాజీ సర్పంచ్, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి శోభారాణి,శైలందర్ రెడ్డి, డాక్టర్ గురు వారెడ్డి,మాజీ ఎంపిటిసి కృష్ణహరి, జగిత్యాల టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు తాటిపర్తి పరీక్షిత్ రెడ్డి, కాడే సూర్యనారాయణ, జగిత్యాల జిల్లా సర్పం చుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, రాజేశం, ఉపేందర్ రెడ్డి, పెయ్యాల రాజిరెడ్డి తదితరులున్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**సూర్య మల్యాల**

మల్యాల మండలంలోని పోతారం గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై మండల వ్యవసాయ అధికారి కే చంద్ర దీపక్ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేయడం వలన రైతులకు ఆర్థికంగా భరోసా కలిగిస్తుందని అన్నారు. ఆయిల్ సాగు చేయడం వలన నాలుగు సంవత్సరాల నుంచి 30 సంవత్స రాల వరకు పది నుంచి 12 టన్నుల వరకు దిగుబడి పొందవచ్చని రైతు లకు సూచించారు. ఈ పంట సాగు కొరకు ప్రభుత్వం నుండి మొక్కలకు 90% రాయితీ డ్రిప్ పరికరాలకు ఎస్సీ ఎస్టీలకు 100% సన్న చిన్న రైతులకు 90 శాతం ఇతర రైతులకు 80% రాయితీ కలిగిస్తుందని అలాగే సంవత్సరానికి ఎకరానికి 4200 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అంతర పంటలు సాగు చేసుకోవడానికి ప్రోత్సాహకమును రైతు ఖ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతారం ప్యాక్ కార్యదర్శి గంగాధర్, ఈఓ అనిల్ రైతులు పాల్గొన్నారు.



## అత్యవసర ప్రాంతాల్లో రోడ్లు నిర్మించాలని కలెక్టర్‌కు కౌన్సిలర్ వినతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో గల పట్టణానికి ముఖ్య కూడళ్ళు అయిన తహసీల్ చౌరస్తా, టవర్లకు సంబంధించి చౌరస్తా నుండి టవర్ వరకు ఉన్న రోడ్డు, టవర్ నుండి గంజ్ చౌరస్తా వరకు గల రోడ్డులో సిసి రోడ్డు వేయాలని 35వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ అనుమళ్ల జయశ్రీ శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ రోడ్ల పైన నిత్యం కొన్ని వందల టూ వీలర్స్, కొన్ని వేల మంది నిత్యం నడుస్తూ ఉంటారన్నారు. ఈ విషయమై గత 5 నెలల క్రితం కూడ మీకు దరఖాస్తు ఇచ్చిన ఫలితం శూన్యం అన్నారు. మున్సిపాలిటీ కొన్ని వందల కోట్లు ఖర్చు పెట్టుతున్న అసలు అత్యవసరమైన రోడ్లను, డ్రైనేజీలను వది లేసి రోడ్లు మంచిగా ఉన్నస్థానంలో తిరిగి రోడ్లు వేయడం, మంచిగా ఉన్న డ్రైన్‌లను కూలగొట్టి డ్రైన్ కట్టడం జరుగుతుందన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు గ్రీన్వుడ్ విద్యార్థిని

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణ కేంద్రంలోని శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని తుంగతుర్తి సంజన ఎస్‌జిఎఫ్ 69వ పోటీలలో భాగంగా అండర్ 17 బాలికల నెట్ బాల్ పోటీలకు ఉమ్మడి జిల్లాలో స్థాయిల నుండి రాష్ట్ర



స్థాయిలో నల్లగొండలో జరుగుతున్న పోటీలకు ఎంపికయింది.ఈ సంద ర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి,డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి,హెడ్మాస్టర్ రాజేష్ విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో తమ విద్యార్థి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు నైపుణ్యాలను కూడా పెంచుతాయని తెలిపారు.విద్యార్థిని భవిష్యత్తులో మరిన్ని విజయాలు అందు కోవాలని ఆకాంక్షించారు

## సింగిల్ విండో పాలకవర్గ సభ్యులను సన్మానించిన విద్యాసాగర్ రావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని మాదాపూర్ గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ గడ్డం ఆది రెడ్డి, పాలకవర్గ సభ్యులను మాజీ ఎమ్మెల్యే,జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సన్మానించారు.మండల అధ్యక్షు లు దారిశెట్టి రాజేష్, మాజీ ఎంపిపి తోట నారాయణ పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు ఎస్ఐ కౌన్సిలింగ్

**సూర్య ఎండపల్లి / వెల్గటూర్**

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదే శాల మేరకు, వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని రౌడీ షీటర్లకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఎస్సై ఉదయ్ కుమార్ ప్రత్యేక



కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని పోలీస్ స్టేషన్లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,ఎవరైనా అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నాలు చేయరా దని స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలు, అక్రమ కార్యకలాపాలు,అనుచిత ప్రవర్తన కనబరిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుని, చట్టపరమైన కేసులు నమోదు చేయబడుతాయని రౌడీ షీటర్లను హెచ్చరించారు.సత్ప్రవర్తనతో మెలిగి, సమాజంలో శాంతి భద్రత లను కాపాడేందుకు సహకరించాలని సూచించారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 22 నవంబర్ 2025 5


# లక్ష్యంతో చదువుకోవాలి...

## - మాజీ ఎమ్మెల్యే ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



విద్యార్థులు ఒక లక్ష్యంతో పయనిస్తే లక్ష్యసాధన మిమ్ములను వెతుక్కుంటూ వస్తుందని మాజీ ఎమ్మెల్యే, ట్రినిటీ విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం జరిగిన ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, బీటెక్ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే ఆగమనం 2కె 25 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే, వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ట్రినిటీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు ఏ ఒక్కరు కూడా ఖాళీగా ఉండరని, దానికోసం రానున్న రోజుల్లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించి ప్రతి విద్యార్థి ఉద్యోగిగా మారేలా దోహదపడదామని చెప్పారు. పెద్దపల్లి జిల్లాలోని మొట్టమొదటి ఇంజనీరింగ్ కళాశాల నాక్ అక్రిడేషన్ మరియు అటానమస్ పొందిన కళాశాలగా గుర్తించబడిన ఒదుకు అభినందించారు. రానున్న రోజుల్లో అటానమస్ కాలేజ్‌గా గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు. దీనికోసం గత కొద్ది మాసాలుగా ఇంజనీరింగ్ కళాశాలలో ఫీల్డ్ ట్రిప్, ఇండస్ట్రియ ల్ విజిట్ కార్యక్రమాలు నిర్వహించి సాంకేతిక పరంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని, ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు, పరిశ్రమల్లో బీటెక్ విద్యార్థుల పాత్ర, అవకాశాల గురించి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం బీటెక్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరి యు క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక నృత్యాలు ఎంతో ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్,డా. నటరాజన్ ,రాజిరెడ్డి, చొప్పడి వంశీ, ఈ ఈ ఈ హెచ్ఓడీ వంశీ, ఈ సి ఈ హెచ్ఓడీ ప్రభాకర్, సి ఎస్ ఈ హెచ్ఓడీ స్వాతి, హెచ్ అండ్ హెచ్ హెచ్ఓడీ పద్మిని, ఎంబీఏ హెచ్ఓడీ డాక్టర్ ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అడవి శ్రీరాంపూర్ లో మెడికల్ క్యాంపు

**సూర్య ముత్తారం**



అడవి శ్రీరాంపూర్ లో మెడికల్ క్యాంపు. ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో వికాస్ తరంగణి పెద్దపల్లి శాఖ ఆధ్వర్యంలో మహిళా ఆరోగ్య శిబిరం నిర్వహించడం జరిగింది. తొంభై మందికి పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఇందులో నలభై మందికి పైగా వీఐఏ వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా డిమాండ్. హెచ్ఓ. డాక్టర్ శ్రీవాణి సహాయ సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లికి చెందిన డాక్టర్ లీలావతి, మాధురి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేసి వారికి సంబంధించిన ఆరోగ్య సమస్యల గురించి వివరిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వీటీ 144 మహిళా ఆరోగ్య సమన్వయకర్త సుజాత, సెంట్రల్ కమిటీ కోశాధికారి బి అశోక్ రావు, వికాస్ తరంగిణి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామపం చాయతీ సిబ్బంది, సింగల్ విండో చైర్మన్ అల్లరి యాదగిరి రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కార్యక్రమానికి సంబంధించిన సహకారాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని వైద్యం పరీక్షలు నిర్వహించిన వైద్యలను సన్మానించారు.

## ప్రభుత్వ పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జన విజ్ఞాన వేదిక తెలంగాణ వారిచే మూఢనమ్మకాలను నిర్మూలించడంలో భాగంగా చెకుముకి సైన్సు సంబరాలు- 2025 మండల స్థాయిలో పాఠశాల విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాలలు కమాన్ పూర్, రొంపి కుంట, జూలపల్లి, ప్రాథమికోన్నత పాఠశాల నాగారం నుండి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన కమాన్ పూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నజీఫా, చరిష్మా, అంజుమ్ సుల్తానా. వీరికి మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగింది. మండల విద్యాధికారి మాట్లాడుతూ... ఈనెల 28న పెద్దపల్లిలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు వీరిని పంపించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సైన్సు బోధించే ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, పడాల సతీష్, రజిత కుమారి, శంకర్, శ్రీనివాస్, మల్లేష్ లు పాల్గొన్నారు.

## పిల్లల సహజ సమర్థ్యాలను గుర్తించి బోధన చేయండి

**-కమాన్ పూర్ ఎంపీడీఓ ప్రియాంక**

**సూర్య, సెంటినరీ కాలనీ**




పిల్లల సహజ సమర్థ్యాలను గుర్తించి బోధన చేయండి కమాన్ పూర్ ఎంపీడీఓ సాధినేని ప్రియాంక కోరారు.కమాన్ పూర్ మండల పాఠశాలల కాంప్లెక్స్ సమావేశంలో శుక్రవారం ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నరు. టీచర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఎఫ్. ఎల్.ఎన్ కార్యక్రమం లో భాగంగా జరిగిన ఈ సమావేశంలో ఆమె ముఖ్య సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లల సహజ సమర్థ్యాలను గుర్తించి, వాటిని మరింతగా పెంపొందించేలా బోధన విధానాలు అవలంబించాలని సూచించారు. అధ్యాపకుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి విద్యార్థి వ్యక్తిగత ప్రతిభను వెలికితీయే విధంగా పాఠశాలలో అనుకూల విద్యా వాతావరణం సృష్టించాలన్నారు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో గురువులు చూపే కృషి సమాజ అభివృద్ధికి దారితీస్తుందని ఆమె అన్నారు.

## మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపెల్లి జిల్లా లోని వివిధ మండలాలలో మండల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించారు . పెద్దపెల్లి జిల్లా జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాల లో మండల స్థాయి చెకు ముకి సైన్స్ పరీక్ష పత్రాన్ని మండల విద్యాశాఖ అధికారి సురేందర్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. సైన్స్ అవగాహనలో విద్యార్థులు చురుకుగా పాల్గొని విజ్ఞానాన్ని దినదినం పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి సురేందర్ సూచించారు. డిసిఇబి ఇంచార్జ్ హనుమంతు మాట్లాడుతూ చెకుముకి పరీక్ష ప్రతి పాఠశాలలో నిర్వహించి విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఉత్సాహాన్ని నింపాలని ఉపాధ్యాయులని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని విద్యార్థిని విద్యార్థులు జట్టుగా చెకుముకి పరీక్ష రాయడం జరిగింది. కార్యక్రమంలో చెకుముకి జిల్లా కన్వీనర్ కె .లక్ష్మణ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా నిర్మల

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలిగా కాసగోని నిర్మల నియామకమయ్యారు. శుక్రవారం తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా కాసగోని నిర్మలను నియమించినట్లు ఒక ప్రకటనలో ఉత్తర్వులు జారీ చేశారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన కాసగోని నిర్మల బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా నియామకం పట్ల పలువు రు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్ తో పాటు పలువురికి కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీ సంక్షేమం కోసం శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. ఐక్య వేదికల ద్వారా బీసీలను ఏకతాటిపైకి తీసుకురావడానికి కృషి చేస్తానన్నారు.

## పోలి స్వర్గం వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ హుస్సేన్ మియా వాగులో శుక్రవారం పోలి స్వర్గం వేడుకలు నిర్వహించారు. మార్గశిర మాసం పాడ్యమి రోజున పోలీ స్వర్గం వేడుకలో భాగంగా ఇసుకతో శివలింగాన్ని చేసి పంచామృతాలతో అభిషేకం చేశారు గౌరీ మాతకు పసుపు కుంకుమలతో మహిళలు పూజలు చేసి మంగళ హారతులు పాడారు నది నీటిలో నెయ్యి దీపాలు వెలిగించారు. పోలి స్వర్గానికి పోయిరా అంటూ మహిళలు భక్తులు నమస్కరించారు అక్కడే సామూహిక భోజనాలు చేశారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్ఎంలు రమణారెడ్డి రమ, వీరారెడ్డి గంగ, ప్రసాద్ రేణుక భూమయ్య శారద దంపతులు మహిళలు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి దుద్దిల్ల చేయూత

**-ఏ.ఎమ్.సి చైర్మెన్ వైనాల**

**సూర్య, సెంటినరీ కాలనీ**




రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో జూలపల్లి గ్రామానికి చెందిన రాస భక్తుల సాంబయ్య కూతురి వివాహానికి దుద్దిల్ల చేయూత కార్యక్రమంలో భాగంగా 50 కిలోల బియ్యాన్ని పెళ్లి కానుకగా శుక్రవారంఇవ్వడం జరిగింది. పేద ప్రజలకు చైతన్ ఇవ్వడానికే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనల రాజు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భూస తిరుపతి, బొజ్జ సతీష్, రేగుల మొగిలి, బండి లక్ష్మణ్, పోల్ దాసరి సంపత్, దండేపల్లి రవి, పిల్లి కొమురయ్య, బొజ్జ కిష్టయ్య, కామెరా నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా మల్క యశస్వి జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి**



ఢిల్లీ పబ్లిక్ స్కూల్స్,పల్లవి స్కూల్స్ సీఈఓ,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య కుమారుడు,యువ నాయకుడు మల్క యశస్వి జన్మదిన వేడుక లను బిజెపి నాయకులు యశస్వి సేవా సమితి సభ్యులు అభిమానులు వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కేక్ కట్ చేసి అనంతరం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. స్ఫూర్తి మానసిక వికలాంగుల కేంద్రంలోని విద్యార్థులకు అన్నదానం, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యారంగంలో సేవలు అందిస్తూ, మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న యశస్వి పటేల్ ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకొన్నారు.ఈ వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు,పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు,యశస్వి సేవా సమితి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిసిలను మోసగిస్తున్న వారికి తగిన శాస్తి చేస్తాం

## - బిసి ఆజాది ఫెడరేషన్



**సూర్య, హుజురాబాద్**

ఎన్నికల ముందు బిసిల ఓట్ల కోసం బిసిల జపం చేసిన కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్లపై మాట మార్చడం సరికాదని, బిసిలను మోసం చేస్తున్న వారికి తగిన శాస్తి చేస్తామని బిసి ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం హుజురాబాద్‌లో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో బిసిల ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ బిసి జపం చేసి కామారెడ్డిలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి బిసి డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలను ఎట్టి పరిస్థితుల్లో అమలు చేయాల్సిందేనని అన్నారు. రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన మాటను పక్కనపెట్టి నేడు ఎన్నికలకు సిద్ధమవుతున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని బొంద పెడతామని, రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే బిసి లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేని పక్షంలో కుర్చీ ఖాళీ చేయాలని అన్నారు. బిసిలను మోసం చేసి ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు చేసిన సందర్భంలో గత సంవత్సరం ఆగస్టు 25వ తేదీన నుంచి 12 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించిన సందర్భంలో మాత్రమే కుల గణన చేపట్టారని అన్నారు. కుల గణన తప్పులతడకగా చేశారని, ప్రత్యేక స్వయం ప్రతిపత్తి గల సంస్థతో చేయాల్సిన కుల గణన రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రణాళిక శాఖ ద్వారా చేయడం, డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని అనేక డిమాండ్లు చేసినప్పటికి నిర్లక్ష్యం చేసి కులగణన ప్రారంభమైన తర్వాత ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి ఆ కమిషన్ చేత తప్పుడు రాతలు రాయించిన ఘనత ఈ రేవంత్ రెడ్డి కే దక్కుతుందని, ఓటు కేసులలో నిలబడిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం కక్షపూరితంగానే ఈ ప్రణాళిక మొత్తం చేసిందని, బిసి లను మోసం చేసే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డి పంతం పడతామని హెచ్చరించారు. కాంగ్రెస్, బిజెపిలకు నిజంగా బిసిలపై ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే తప్పకుండా బిసిల రిజర్వేషన్లను పెంచి జనాభా ప్రాతిపదికన బిసిలకు విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో అవకాశాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్, జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి సంపత్, ఇప్పకాయల సాగర్, బుర్ర కుమార్ గౌడ్, పెరుమాండ్ల సదానందం, నాగరాజు, రాజు, మహేందర్, శివమణి, భాస్కర్, సొల్లు బాబు, తునికి సమ్మయ్య, నడిగొట్టి రమేష్, ఆళ్ల కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్ నిధుల గోల్‌మాల్‌పై విజిలెన్స్ విచారణ జరిపించాలి

**- మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పాలకవర్గం లేకున్నా అవినీతి పెరుగుతోందని మాజీ డిప్యూటీ మేయర్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిల్లపు రమేశ్ విమర్శించారు. స్వచ్ఛ సర్వేక్షన్ కోసం వచ్చిన రూ.30 లక్షల నిధులు ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ హయాంలోనే గోల్‌మాల్ కావడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. వాల్పెయింటింగ్స్, హెూర్డింగ్స్, కార్యక్రమాలు నిర్వహించకుండానే భారీ బిల్లులు చెల్లించటం అవినీతి పరాకాష్టగా అభివర్ణించారు. నిధుల వినియోగంపై విజిలెన్స్ విచారణ జరిపించి, అవినీతికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రమేశ్ డిమాండ్ చేశారు. విచారణ చేయకపోతే బిజెపి ఆందోళనకు దిగుతుందని హెచ్చరించారు.

# పరారీలో ఉన్న రౌడీ షీటర్ నితిన్ వర్ధన్ అరెస్ట్

**- కరీంనగర్ రూరల్ పోలీసుల చాకచక్యం**

**సూర్య కరీంనగర్**



భూ కబ్జా, నకిలీ పత్రాల తయారీ, బెదిరింపులు, చీటింగ్ కేసుల్లో ప్రమేయంతో పరారీలో ఉన్న రౌడీ షీటర్ తిరుపతి నితిన్ వర్ధన్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. 2024లో తీగులగుట్టపల్లి కార్తికేయ నగర్ ప్రాంతంలో భూ కబ్జా యత్నం, తప్పుడు లీగల్ హెయిర్ సర్టిఫికెట్ సృష్టించడం, మరో కేసులో డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయకపోవడం వంటి నేరాలకు సంబంధించి ఇతను పోలీసులకు తప్పించుకుంటూ వచ్చాడు. పక్కా సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరుపరిచినట్లు రూరల్ ఇన్స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల

**సూర్య రామడుగు**



రామడుగు మండల కేంద్రంలో శుక్రవారం బుడగ జంగాల కాలనీలోఎస్సీ సబ్ ప్లాన్ నిధులనునుండి సీసీ రోడ్డుకోసంచొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిధులు మంజూరు చేశారు. గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల కొబ్బరికాయ కొట్టి పనులుసీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులుబొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ ఉపసర్పంచి వద్లూరి రాజు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అనుపురం పరుశురాం సీనియర్ నాయకులు జెట్టి పెల్లి వీరయ్య పొన్నం మల్లేశం,రాజు,సామి,సత్యం రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్, అనిల్,బుడగ జంగాల కాలనీ వాసులు కనకమల్లు,వెంకటేష్, నరసయ్య. మల్లయ్య, సత్యం, మానుపాటి సుధాకర్, స్వామి పాల్గొన్నారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి, నాగ దేవత ప్రతిష్ఠాపన మహెూత్సవం

**సూర్య, వీణవంక**



యావత్ భక్తుల కోరిక మేరకు వీణవంక మండలం కనపర్తి గ్రామంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి, నాగదేవత ప్రతిష్ఠాపన మహెూత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ మహెూత్సవంలో భాగంగా మొదటి రోజున వేద పండితులు, వీణవంక గూడ జగదీశ్వర్ శర్మ ఆధ్వర్యంలో యాగశాల ప్రవేశం, హెూమగుండం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను పురవీధుల గుండా ఊరేగించారు. ఈ ఊరేగింపులో మహిళా కోలాటం బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ముగింపులో ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులందరికి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, మహిళలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై కక్షసాధింపు ఆరోపణలు పచ్చి అబద్ధం

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ కాశిపాక**

**సూర్య కరీంనగర్**



కేటీఆర్‌పై కక్షసాధింపు ఆరోపణలు అసత్యమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్ కాశిపాక స్పష్టం చేశారు. ప్రజాధనం లూటీపై ఉన్న ఆధారాల ఆధారంగా జరుగుతున్న దర్యాప్తును రాజకీయ ప్రతీకారంగా చిత్రీకరించడం తప్పు అని తెలిపారు. నిజాయితీ ఉంటే కేటీఆర్ దర్యాప్తుకు సహకరించాలని, ఆరోపణల వెనుక దాక్కోవడం మానుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి చర్యలే అక్రమమని, చట్టం తన పని చేస్తోందని రాజేష్ కాశిపాక పేర్కొన్నారు.

# పారువెల్ల అంబెడ్కర్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**సూర్య గన్నేరువరం**



మండలంలోని పారువెల్ల గ్రామ అంబేద్కర్ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా అలువాలా కోటి, అధ్యక్షులుగా గువ్వల లచయ్య, ఉపాధ్యక్షులు లింగంపల్లి పోశయ్య, ప్రధాన కార్యదర్శిగా నగునూరి తిరుపతి, ప్రచార కార్యదర్శిగా ఎదురుగట్ల సురేష్, కొమురయ్య, కోశాధికారిగా మంద సురేష్,కార్యవర్గ సభ్యులుగా మంకాల రామయ్య, లింగంపల్లి పోచయ్య, మాంకాల నర్సయ్య, ఎదురుగట్ల పోషయ్య, లింగంపల్లి మల్లయ్య,లింగంపల్లి లక్ష్మయ్య, లింగంపల్లి భూమయ్య, లింగంపల్లి అంజయ్య,మంకాల మల్లయ్య లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ అలువాల కోటి కార్యవర్గ సభ్యులందరికీ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# శాతవాహనలో 24 గంటల నీటి సౌకర్యం

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయంలోని మిషన్ భగీరథ ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి అంతర్గత పైప్ లైన్ల ద్వారా బాలుర, బాలికల వసతి గృహాలకు 24 గంటల నీటి సౌకర్యాన్ని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ ప్రారంభించారు. ముఖ్యంగా వేసవికాలంలో విశ్వవిద్యాలయంలోని బోర్వెల్స్ ఎండిపోతుండగా విద్యార్థులకు నీటి సదుపాయం చాలా కష్టంగా మారిన తరుణంలో ఉపకులపతి సంబంధిత అధికారులతో మాట్లాడి ఓవర్ హెడ్ ట్యాంకు నుండి నీటి సదుపాయానికి ప్రతిపాదనలు పంపి అనుమతులు తీసుకొన్నారు.ఈ సంవత్సరం జూలై నెలలో రాష్ట్ర బీసీ, రవాణా శాఖ పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార జాతి రవికుమార్ ఓఎస్డి టు విసి డాక్టర్ డి హరి కాంత్ వసతి గృహాల వార్డెన్లు ఇంజనీర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లింగాపూర్ రైతులకు సన్నరకం బోనస్ జమ

**- రైతుల్లో సంతోషం...**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని మెట్‌పల్లి సహకార సంఘం ద్వారా ఖరీఫ్ సీజన్‌లో కొనుగోలు చేసిన సన్న రకపు వరి ధాన్యానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.500 బోనస్ రైతుల ఖాతాల్లో జమ కావడం ప్రారంభమైంది.శుక్రవారం నుంచి లింగాపూర్ గ్రామ రైతులకు ఈ బోనస్ అందుబాటులోకి వచ్చిందని సంఘ నిర్వాహకులు తెలిపారు. సన్నాలు 94 క్వింటాళ్లు విక్రయించిన ఒక రైతుకు రూ. 47,000 బోనస్ జమైందని లింగాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు నారాయణ రెడ్డి వెల్లడించారు. ఇంకా పలువురు రైతుల ఖాతాల్లో కూడా బోనస్ జమ అయినట్లు అధికారుల ద్వారా సమాచారం అందింది. రైతుల సంక్షేమం కోసం ఈ పథకాన్ని అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రయత్నాలను కూడా రైతులు అభినందించారు. బోనస్ విడుదలతో గ్రామంలో రైతులలో ఆనందం నెలకొంది.

# పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం ఎంపి యుపిఎస్ హిమ్మత్‌నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం, వారి సతీమణి మేఘన తమ 14వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గొప్ప సేవాభావం చాటుకున్నారు. ఈ శుభ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎంపియుపిఎస్, అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రధానోపాధ్యాయులు గోనె సత్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వారి ఈ ఆలోచనను పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు వేణు, అంగన్‌వాడీ టీచర్ స్వరూప, ఆయమ్మలు రాధమ్మ, సమ్మక్కలతో పాటు పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు దంపతులకు ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.



# కేటీఆర్ చిత్రపటానికి ఆటో డ్రైవర్ల పాలభిషేకం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం మల్కపేటలో ధర్మారం, మల్కపేట ఆటో డ్రైవర్లు కేటీఆర్ చిత్రపటానికి శుక్రవారం పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని ఆటో డ్రైవర్లకు తన స్వంత నిధులతో ప్రమాద భీమా కల్పించినందుకు డ్రైవర్లు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పోషణ, ఆరోగ్యంపై "శుక్రవారం సభ"లో అవగాహన

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

శుక్రవారం సభలో పాల్గొని మహిళలు తమ ఆరోగ్యం పిల్లల పోషణ పట్ల అవగాహన పెంచు కోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్ అంగన్వాడి కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకో గలుగుతోందని అన్నారు. సృజనాత్మకతతో అంగ న్వాడీ టీచర్లు విభిన్నమైన ఆట వస్తువులను తయారు చేసి చిన్నారులకు మంచి అలవాట్లు,



క్రమశిక్షణ నేర్పుతారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న వివిధ కార్య క్రమాలతో మంచి ఫలితాలు వస్తున్నాయని, తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి కచ్చితంగా హాజరు కావాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందు లు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడు తూ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉచిత పరీక్షలు చేయిం చుకున్న అనేకమందిలో రోగ నిర్ధారణ ముందు గా గుర్తించారని, తద్వారా ఉచిత వైద్య సేవలు పొంది కోలుకున్నారని తెలిపారు. అంగన్వాడి చిన్నారులు కథలు, పాటలు చెప్పి ఆకట్టుకున్నారు. గర్భిణీలు, బాలింతలు సభలో తమ అభిప్రాయా లను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, ఇతర అధికారు లు పాల్గొన్నారు.

# రోడ్డు పనుల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం...

## - కరీంనగర్-జమ్మికుంట ప్రధాన రహదారిపై దుమ్ము, ధూళితో ప్రజల అవస్థ

**సూర్య, వీణవంక**

కరీంనగర్-జమ్మికుంట ప్రధాన రహదారి పను ల్లో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీణవంక మండలం కోర్కల్ గ్రామంలో ఇటీవల రోడ్డు పనులు జరుగుతున్నప్పటికీ, కాంట్రాక్టర్ వాటిని మధ్యలోనే నిలిపివేసి వెళ్లారు. ముఖ్యంగా శ్రీరాముల పేట, జంగంపల్లి గ్రామాల మధ్య రోడ్డు పనులు ఆగిపోవడంతో, నిత్యం రద్దీగా



ఉండే ఈ మార్గంలో దుమ్ము, ధూళి కారణంగా ప్రయాణం నరకప్రాయంగా మారింది. రోడ్డు పనులు నిలిచిపోవడంతో ఏర్పడిన ఈ అధ్వాన పరిస్థితి వల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు అనారోగ్య సమస్యలు, రవాణా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

**- ప్రజల డిమాండ్...**

తక్షణమే సంబంధిత అధికారులు ఈ సమస్యపై చొరవ తీసుకొని, నిలిచిపోయిన రోడ్డు పనులను పూర్తి చేయించాలని ప్రజలు, వాహనదారులు తీవ్రంగా కోరుతున్నారు.

# పారమిత విద్యా సంస్థల చైర్మన్‌కు ఇంటర్నేషనల్ లైఫ్ టైమ్ ఎద్యు ఐకాన్ అవార్డు

**సూర్య, కరీంనగర్**





పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాదరావుకు అత్యంత ప్రతిష్టాక రమైన ఇంటర్నేషనల్ లైఫ్ టైమ్ ఎద్యు ఐకాన్ అవార్డు ప్రధానం చేయబ డినది. ఈ అవార్డును నిసా ఆధ్వర్యంలో డామినిక్ సేవేజ్, డైరెక్టర్ ఎడ్యుకే షన్ వరల్డ్ ఫోరమ్, యునైటెడ్ కింగ్డమ్, డా.కుల్ భూషన్ శర్మ నిసా ప్రెసి డెంట్ చేతుల మీదగా ఢిల్లీ లోని యషో భూమిలో నవంబర్ 19 వ తేదీన అందుకొన్నారు. పారమిత విద్యాసంస్థలలో ప్రపంచస్థాయి ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తూ భారత దేశంలో వివధ విద్యా సంస్థ లను సందర్శిస్తూ తను చేస్తున్న ఈ విద్యారంగ సేవలకుగాను ఈ అవార్డు ను ప్రధానం చేశారు. ఈ మూడు రోజులు ఢిల్లీలోని యషోభూమిలో జరిగిన ఈ అంతర్జాతీయ విద్యా సదస్సులో భారత్, జర్మనీ ఫిన్‌లాండ్, యునైటెడ్ కింగ్డమ్, ఆస్ట్రేలియా, ఎన్నో ఇతర దేశాలనుండి వచ్చిన విద్యావేత్తలు పాల్గొ న్నారు. ఢిల్లీలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సుకు పారమిత డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ అవార్డును అందుకున్న డా. ఇ. ప్రసా దరావును పారమిత డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు కోఆర్డినేటర్లు, ఉపాధ్యా యులు, పారమిత విద్యాసంస్థల తల్లిదండ్రులు అభినందించారు.

# అంగన్ వాడి కేంద్రంలో పోషణపై అవగాహన సభ

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని కరీంపేట అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ ఆధ్వ ర్యంలో అవగాహన సభ నిర్వహించా రు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ అరుణ మాట్లాడుతూ గర్భిణీలు, బాలిం తలు అనుబంధ పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ఆహారంలో చక్కెర, నూనె వినియోగాన్ని తగ్గించి ఆరోగ్యకర మైన ఆహార పద్ధతులను పాటించాలని ఆమె సూచించారు. పిల్లల పోషణ, తల్లుల ఆరోగ్యం ముఖ్యమని, అంగన్ వాడి సేవలను సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీ

**సూర్య, తిమ్మాపూర్**

రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎన్నికైన ఎల్ఎండి హై స్కూల్ విద్యార్థినీ జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వెల్లుల్ల గ్రామంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి 17 సంవత్సరాల వయస్సు గల బాలికల మంచి ప్రతిభను కనబరిచి స్థానిక ఉన్నత పాఠశాల ఎల్ఎండి కాలనీలో పదవ తరగతి చదువుతున్న గంధం అంజలి రాష్ట్రస్థా యి పోటీలకు ఎంపికైనట్లు పిడిఐన్సీలాల్ తెలి పారు. ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పరంకుశం శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, సిఆర్పిలు, విద్యార్థిని విద్యార్థులు, ఇరువురిని అభినందించారు.



# సి సి కెమెరాలను ప్రారంభించిన సిఐ

**సూర్య, తిమ్మాపూర్**

కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా సుభాష్ నగర్ లోని హాస్టల్స్ సహకారంతో నాలుగు సిసి కెమెరాలను స్టేట్ హైవే సుభాష్ నగర్ జంక్షన్ మీద తిమ్మా పూర్ సీఐ సదన్ కుమార్ ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించడం జరిగింది. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు సీసీ కెమెరా ఫుటేజ్ వల్ల ప్రమాదానికి గురైన వాహనాలను తెలుసుకోవడానికి వీలుంటుంది. గనక అల్గునూర్ నుండి రేణికుంట వరకు రోడ్డు సైడ్ ఉండే ప్రతి షాప్స్, రోడ్డు కవర్ అయ్యే విధంగా కెమెరాలు పెట్టుకోవాలని ఎల్ఎండి కాలనీ పోలీస్ కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ కే. శ్రీకాంత్ గౌడ్ వర్తక యజమానులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థుల చేపల పెంపక కేంద్ర సందర్శన

**సూర్య, కరీంనగర్**



కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ఐదో తరగతి విద్యార్థులు చేపల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించారు. క్షేత్ర పర్యటనకు ముందుగా విద్యార్థులతో ముచ్చ టించిన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, మత్స్య సంపద దేశ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైనదని, క్షేత్ర పర్యటనలు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాన్ని అందిస్తాయని అన్నారు. విద్యార్థులు చేపల సంరక్షణ, వివిధ జాతులు, ఆహారం, పెంపక విధానాలు వంటి అంశాలను సిబ్బంది నుంచి తెలుసుకున్నారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. మంజుల, విజయం భారతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన నియామకం

**సూర్య, కరీంనగర్ టౌన్**



టకియా కరీముల్లా షా సాహెబ్ ముస్లిం మైనా రిటీ స్మశాన వాటిక సంక్షేమ సంఘం అధ్యక్షులు సయ్యద్ సులేమాన్ తవక్కులి ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఒక రూపాయి పథకంలో భాగంగా స్వర్గస్తులైన పేద ముస్లింల అంతిమ యాత్ర (ఆఖరీ సఫర్) నిర్వహణ కోసం ప్రజల్లో అవగా హన కల్పించుటకు సంక్షేమ సంఘం పక్షాన ప్రచార కార్యదర్శిగా నగరంలోని హుస్సేనీపురకు చెందిన ఎం.ఎ ఇక్రమ్ అహ్మద్ సిద్దిఖీ (ఇక్రమ్ సికెందర్)ని నియమిస్తూ నేడు నియామక ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. తనను నియమించిన తకియ కరీముల్లా షా సాహెబ్ స్మశాన వాటిక సంక్షేమ సంఘం సభ్యులకు అహ్మద్ సిద్దికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జబ్బులని ధైర్యంగా ఎదుర్కోవాలి...

## - కరీంనగర్ జోనల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డా. ఎవి గిరిసింహారావ్

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ 2 డిపోలో కార్మికులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో షుగర్ బిపి స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. షుగర్ వ్యాధి గురించి విశ్లేషణాత్మకంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. వ్యసనాలనుండి వ్యాపకాల వైపుకు మళ్లే ప్రయత్నం చేయాలని, ఒత్తిడిని నియంత్రించాలని, జీవనశైలి మార్పులను పాటించాలని, తద్వారా మానసిక శారీరక ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలని, ఆరోగ్యక రమైన కార్మికుడిగా సంస్థ కు సేవలందించాలని సూచించారు. డా సుమిత్ డ్రైవర్స్, మెకానికల్ సిబ్బంది కూర్చుండే విధానం, బరువు లెత్తే పద్ధతుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాస్, వైద్య సిబ్బంది రయీస్, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

# గోడ ప్రతుల ఆవిష్కరణ

**సూర్య, కరీంనగర్ టౌన్**



హోమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "అన్నం పరబ్రహ్మం - వృథా చేయకండి" నినాదంతో రూపొందించిన వాల్ పోస్టర్‌ను ధనపురి సాగర్, పాఠశాల ప్రధా నాచార్యులు రాజమౌళి చేతుల మీదుగా స్థానిక సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన సాగర్, దేశంలో ఇప్పటికీ కోట్లాది మంది ఆకలితో ఉన్నారని, ఒక కేజీ బియ్యం ఉత్పత్తికి వేల లీటర్ల నీరు అవసరమవుతుం దని గుర్తుచేస్తూ ఆహారాన్ని వృథా చేయకూడదని సూచించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు మహేష్, జి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ తహశీల్దార్‌గా నరేందర్

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండల నూతన తహశీల్దార్ జక్కని నరేందర్ శుక్రవారం పదవి బాధ్య తలు స్వీకరించారు. ఇంతకాలం హుజురా బాద్ తహశీల్దార్‌గా ఉన్న కె.కనకయ్యను గన్నేరువరం మండలానికి బదిలీ చేయగా అక్కడ పని చేస్తున్న నరేందర్ హుజురాబాద్ కు వచ్చారు.

# ఉండేడలో గ్రామ పరిపాలన అస్తవ్యస్థం ?

**సూర్య ఎండపల్లి**

ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో గ్రామాల్లో పరిపాలన అస్తవ్యస్తంగా తయారయ్యింది అనే దానికి ఉదాహరణే మండలంలోని ఉండేడ గ్రామపంచాయతీ, గ్రామపంచాయతీ కాలుష్యానికి చిరునామాగా మారుతుంది. గ్రామస్తులు సమస్యలపై ఎన్నిసార్లు కార్యదర్శికి విన్నవించినా పట్టించుకున్న పాపాన పోలేదు కదా, అసలు నాకేం సంబంధం అన్నట్లు వ్యవహరిస్తూ చరవాణి లో కూడా అందుబాటులో ఉండడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పత్రికల్లో వరుస కథనాలు వచ్చిన అనంతరం తూతూ మంత్రంగా పనిచేసి ఉన్నతాధికారులకు తనపై లేనిపోని ఫిర్యాదులు చేస్తున్నారని చెప్పడం కొసమెరుపు, గ్రామ స్థాయిలో పరిశుభ్రత, పారిశుధ్యం ఎప్పటికప్పుడు నిర్వహించాల్సి ఉన్నా ప్రస్తుత కార్యదర్శి పనిచేయడం లేదని గ్రామస్తులు బహిరంగగానే ఆరోపణలు చేస్తున్నారు. గ్రామంలో గ్రామస్తులకు తడి పొడి చెత్త పై అవగాహన కల్పించాల్సిన ఆ అధికారి ఆ దిశగా ప్రయత్నాలు చేయక పోగా తడి పొడి చెత్త గ్రామంలో వాడి పడేసిన





సిరంజిలను (హజార్డస్) వేరు చేసి ఖననం చేయాల్సి ఉన్నా పారిశుద్య వాహనంలోనే నిల్వ చేసి ఉంచడం కార్యదర్శి పనితీరుకు నిదర్శనమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

వీధి కుక్కలకు ఆవాసంగా పంచాయతీ కార్యాలయం, సిరంజీలతో నిండుకున్న ఆవరణం నిత్యం వివిధ రకాల పనులకై పంచాయతీ కార్యాలయానికి వచ్చే ప్రజలు కార్యాలయంలో వీధి కుక్కలు ఉండడంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి మెరుపుతీగ లాగా వచ్చి వెళ్తున్నాడని ప్రజలు చర్చించుకుంటున్నారు ప్రస్తుతం వీధి కుక్కలకు ఆవాసంగా తయారై కార్యాలయానికి వెళ్ళే మీద పడుతున్నాయని గ్రామస్తులు భయపడుతున్నారు.

**- పెద్దసారు లిఖితపూర్వకంగా రాసిస్తేనే చర్యలు తీసుకుంటారట: గ్రామస్థులు**

గ్రామంలోని ప్రస్తుత పరిస్థితులపై పారిశుధ్య నిర్వహణపై కార్యదర్శికి చరవాణిలో విన్నవిద్దామని ప్రయత్నిస్తే అందుబాటులోకి రావడం లేదు. ఇదే విషయమై ఎంపీడీవో పెద్ద సారు ను సంప్రదించి ప్రస్తుతం పరిస్థితిపై చరవాణిలో వివరణ కోరగా ఎవరైనా తనకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తేనే సమస్యలు పరిష్కరిస్తామని సదరు కార్యదర్శి వత్తాసు పలుకుతున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

### గ్రామ సమస్యలను పరిష్కరించాలీ

**- గ్రామస్తులు, గంధం తిరుపతి.**



ఉండేడ గ్రామానికి ఇంచార్జి కార్యదర్శి తో సమస్యలు తలెత్తుతున్నాయని గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా, పారిశుధ్యం డ్రైనేజీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందంగా ఉందని పూర్తిస్థాయిలో కార్యదర్శి నీ నియమించి గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని,ప్రత్యేక అధికారులు గ్రామంలోని సమస్యలను పరిష్కరించేలా పర్యవేక్షణ చేయాలని కోరారు .

### డ్రైనేజీ నుండి నీళ్లు బయటికి వెళ్ళడం లేదు

**- గ్రామస్తులూ గుండ పోశయ్య,**




సంవత్సరం నుండి గ్రామంలోని కాలనీల్లో ఒకటి రెండు మినహా , స్ట్రీట్ లైట్లు పూర్తిగా పని చేయకపోగా డ్రైనేజీ నుండి నీళ్లు బయటికి వెళ్ళడం లేదని పూర్తిగా చెత్తతో నిండిపోయిందని, దుర్వాసన వెదజల్లుతుందని పారిశుధ్య చర్యలు నిత్యం చేపట్టేలా సమస్యను పరిష్కరించాలి.

# అమ్మో.... ! ఇక్కడ పని చేయాలా...!?

## - కలవర పడుతున్న అధికారులు - రాజకీయ ఒత్తిళ్లకు ఒకరు బ(ది)లి

**సూర్య, హుజురాబాద్**




రాజకీయ ఒత్తిళ్ల కారణంగా ఒక మండల స్థాయి అధికారి పై బదిలీ వేటుపడడం హుజురాబాద్ నియోజకవర్గంలోని వివిధ శాఖల అధికారుల్లో కలవరం మొదలైంది. ఇలా అయితే ఇక్కడ ఎవరు పనిచేయగలరు...? ప్రతి అంశంలో రాజకీయాలు, రాజకీయ ఒత్తిళ్లు ఉంటే ప్రశాంతంగా పనిచేయగలుగుతామా..? అని మండల స్థాయి అధికారులతో పాటు ఇతర అధికారులు మదన పడుతున్నారు. అధికారంలో ఎవరున్నా.... ప్రతిపక్షంలో ఎవరున్నా.... ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పనులు చేసుకుంటూ వెళ్లే అధికారులు ఇటీవల కొత్తగా మొదలైన రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో హుజురాబాద్ తహశీల్దార్ కోడం కనకయ్య గన్నేరువరం మండలానికి బదిలీ అయ్యారు. అక్కడ పని చేస్తున్న జక్కని నరేందర్ ను జిల్లా కలెక్టర్ హుజురాబాద్ కు బదిలీ చేశారు. సాధారణ బదిలీలు అయితే ఏ అధికారి పెద్దగా ఆలోచించరు కానీ... కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో చేయించడం పట్ల ఆగ్రహం చెందిన అధికార పార్టీ నాయకులు దాన్ని తీవ్రంగా పరిగణించి ముఖ్యమంత్రి వరకు ఫిర్యాదు చేసి జిల్లా మంత్రి సూచనల మేరకు తహశీల్దార్ ను బదిలీ చేయించారు. గతంలో మండల స్థాయి విద్యా సదస్సు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ ఎంఈఓ ఏర్పాటు చేయడంతో ఆగ్రహించిన అధికార పార్టీ నాయకులు ఆ అధికారిని తప్పించారు.

కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ తనతో కాకుండా అధికార పార్టీ నాయకులు ప్రోటోకాల్ లేకుండా పంపిణీ చేస్తున్నారని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోర్టుకు వెళ్లగా ఎమ్మెల్యే చేతుల మీదుగా చెక్కులు అందించాలని కోర్టు సూచించింది. దీంతో అధికారులు ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయడానికి అప్పటికే లబ్ధిదారులకు అధికారులు సమాచారం ఇవ్వడంతో దానిని వాయిదా వేసే పరిస్థితి లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఎమ్మెల్యే చే చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. చెక్కులు పంపిణీ చేస్తున్న సమయంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సైతం అధికారులపై కొంత మంది అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తెచ్చి తనతో చెక్కులు పంపిణీ చేయకుండా అడ్డుకున్నారని ప్రకటించారు. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ సమయంలో కొంత మంది అధికారులు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుకు వెళ్లడాన్ని జీర్ణం చేసుకోలేని కొంత మంది అధికార పార్టీ నాయకులు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి, జిల్లా మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో తహశీల్దార్ ను బదిలీ చేశారని ప్రచారం జరుగుతుంది. అధికార పార్టీ నాయకుల అభీష్టానికి వ్యతిరేకంగా పనిచేసిన ఎంఈఓ, తహశీల్దార్ లు బదిలీలు కావడంతో మిగతా అధికారులు ఆలోచనలో పడ్డారు. ఇలా అయితే హుజురాబాద్ లో పనులు చేయాలంటే ఎలా ఏ అధికారి ముందుకు వస్తాడు... ప్రతిపక్షం చెప్పింది వినాలా...? అధికారపక్షం చెప్పింది వినాలా...? అనే మీమాంశ వారిలో మొదలైంది. నిబంధనలకు లోబడి ఏ నాయకుడు సూచించిన పని చేయడానికి అధికారులు సహకరిస్తారు కానీ పూర్తిగా నిబంధనలను పక్కకు పెట్టి పనులు చేయాలంటే తమ ఉద్యోగాలు ఎలా చేసుకోవాలో అర్థం కావడం లేదని పలువురు అధికారులు ఆవేదన చెందుతున్నారు. హుజురాబాద్ మండలంలో రెండో అధికారి బ(ద)లి కావడం అధికార వర్గాల్లో తీవ్ర చర్చ నడుస్తుంది. ముఖ్యమైన అధికారులు సెలవులపై వెళ్లడానికి ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా అభివృద్ధి విషయంలో అధికార పక్ష, ప్రతిపక్ష నాయకులు పోటీలు పడాలి తప్ప నిబంధనల ప్రకారం పనులు చేసుకునే అధికారులను బదిలీల పేరుతో ఇబ్బందులు పెట్టే సాంప్రదాయం హుజురాబాద్ లో మొదలు కావడం పట్ల ప్రజాస్వామ్యవాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



# యువత ప్రతిభకు వెలుగులు నింపే వేదిక యువజన ఉత్సవాలు

**- కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి స్వామి వివేకానంద చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి యువతిలో ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, యువజన ఉత్సవాలు ఆ ప్రతిభను వెలికి తీయడానికి అద్భుతమైన వేదిక అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి, సామాజిక సేవను అలవరుచుకుని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళారంగం, సాహిత్యం, సైన్స్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన యువ కళాకారులకు కలెక్టర్ సత్పతి మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా వేదికపై అందజేశారు. అనంతరం కలెక్టర్ సైన్స్ మేళాను ప్రారంభించారు.జిల్లాలో ఎంపికైన ప్రతిభావంతులను రాష్ట్రస్థాయికి పంపనున్నట్లు యువజన శాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. గెలుపొందిన వారిలో జానపద నృత్యం-గౌతమి గ్రూప్, జానపద గేయం-నక్క శివరాం గ్రూప్, కథరచన-మౌనిక, పెయింటింగ్-పాయల్, ఉపన్యాసం-వైశాలి, కవిత్వం-నళిని, సైన్స్ మేళా-అక్షయ, అమూల్య ఉన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, నెహ్రూ యువ కేంద్రం ప్రతినిధులు, బీసీ వెల్ఫేర్ అధికారులు, జిల్లా సైన్స్ అధికారి, పలు యువజన సంఘాల సభ్యులు, కళాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు. సాంస్కృతిక బృందాల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.

# గ్రామాలలో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

**- వార్షిక తనిఖీల్లో భాగంగా తంగాలపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్**

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ను వార్షిక తనిఖీకిలో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిసరాలను ,వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు,స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి,స్టేషన్ భౌగోళిక మ్యాప్ పరిశీలించి క్రైం హాట్స్పాట్స్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం పెండింగ్ కేసులు,కోర్టు కేసులు,ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా రివ్యూ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసి స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు,నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది,అధికారులు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని ఆదేశించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో క్రిటికల్, నాన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ పకడ్బందీగా అమలు చేస్తూ శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నెరల నియంత్రణ పై చైతన్య పరచాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ప్రతి రోజు విస్తృతంగా వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు.ఎస్పీ వెంట సిరిసిల్ల రూరల్ సి.ఐ మొగిలి, ఎస్.ఐ ఉపేందర్, సిబ్బంది ఉన్నారు.

### విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందడంతో

# మూఢనమ్మకాలు తొలగుతాయి

**- ఎస్సై సిరిసిల్ల అశోక్**

**సూర్య, ఇల్లంతకుంట**



విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపోందించుకోవడం ద్వారానే మూఢనమ్మకాలు తొలగి సమాజంలో పాజిటివ్ మార్పులు సాధించడమేనని ఎస్సై సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల స్థాయిలో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ జడ్పి హెచ్ఎస్ ఇల్లంతకుంట పాఠశాల ఆవరణలో జన విజ్ఞాన వేదిక(జెవివి) ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. మండల స్థాయిలో ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ,మోడల్ స్కూల్,గురుకుల, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 8,9,10 వ తరగతులకు చెందిన విద్యార్థులకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై అశోక్,జెవివి జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీహరిలు మాట్లాడుతూ మూఢనమ్మకాల ద్వారా ఎదురయ్యే నష్టాలు, సమాజంలో వాటి ప్రభావం గురించి ప్రతి ఒక్కరు అవగాహన పొందాలని,ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని నేర్చుకొని తమ నిత్య జీవితంలో పాటించాలని, విద్యార్థులు విజ్ఞానాన్ని సాధించేందుకు ఎలాంటి సందేహాలైనా పాఠశాలల్లో ఉపాధ్యాయులను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జన విజ్ఞాన వేదికను ఎస్సై అభినందించారు.ఈ పరీక్షలో 1) ప్రభుత్వ పాఠశాలల(EM) విభాగంలో జడ్పిహెచ్ఎస్ పెద్దలింగాపూర్,2)ప్రైవేట్ పాఠశాలల (EM) విభాగంలో కేరళ మోడల్ స్కూల్ (ఇల్లంతకుంట), 3) ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్(EM) విభాగంలో TGMS రహీం ఖాన్ పేట్ పాఠశాలల విద్యార్థులు ప్రథమ బహుమతి గెలుపొందారు. గెలుపొందిన పాఠశాలల విద్యార్థులనుఈ నెల 28వ తేదీన జిల్లాస్థాయిలో జరిగే చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు పంపనున్నట్లు మండల విద్యాధికారి సి,హెచ్.శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్, మొదటి స్థానం పొందిన విద్యార్థులకు బహుమతులను ఎస్సై ఏస్.అశోక్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మీనారాయణ, ఉపాధ్యాక్షులు డి.శ్రీహరి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రేమలత,మేకల పావని, తిరుపతి ల చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో చెకుముకి సైన్స్ టెస్ట్ మండల భాద్యులు వి. మహేష్ చంద్ర,పి. అనిల్ కుమార్, ఉపాధ్యాయులు సి ఆర్ పి మల్లేశం, నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## బస్టాండ్ ఆవరణలో వారసంత...

**- రోడ్డుపై ట్రాఫిక్ జామ్...**

**- వీణవంకలో స్థానికుల అవస్థలు**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రతి శుక్రవారం నిర్వహించే వారసంత స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. చుట్టుపక్కల పది గ్రామాల నుంచి అధిక సంఖ్యలో జనం ఈ సంతకు వస్తుంటారు. అయితే సంతను రోడ్డుకు ఇరువైపులా విస్తరించి ఏర్పాటు చేస్తుండటంతో ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోంది. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగి, కొన్నిసార్లు గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతున్న పరిస్థితి నెలకొంది. ఈ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఈ ట్రాఫిక్ ఇక్కట్లను దృష్టిలో ఉంచుకుని, వారసంతను వేరే ప్రదేశానికి తరలించడం లేదా రోడ్డుపైకి రాకుండా తగిన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## విద్యార్థులు సైన్స్‌పై మక్కువ పెంచుకోవాలి

**- మండల స్థాయి టాలెంట్ టెస్టులో మండల విద్యాధికారి సంటి గంగారం**

**సూర్య, గంభీరావుపేట**



విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని మండల విద్యాధికారి సంటి గంగారం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీ టు పీజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష తెలంగాణ ప్రభుత్వం, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి మండల విద్యాధికారి సంటి గంగారం మాట్లాడుతూ.. ఆధునిక కాలంలో సైన్స్ ప్రాముఖ్యత పెరిగిందని విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని కొత్త విషయాలను నేర్చుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు. ఈ సైన్స్ టాలెంట్ టెస్టులలో మండలంలోని వివిధ పాఠశాలల నుంచి 14 టీములు పాల్గొన్నాయని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విభాగం నుండి కొత్తపల్లి విద్యార్థులు, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలల విభాగం నుండి తెలంగాణ మోడల్ స్కూల్ దమ్మన్న పేట విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలల నుండి ఆక్స్ఫర్డ్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ ఈనెల 28న ఉంటుందని అన్నారు. సైన్స్ టాలెంట్ టెస్టుకు విచ్చేసిన విద్యార్థులకు మాజీ ఎస్ఎంసి చైర్మన్ పెద్దవేని వెంకట్ యాదవ్ బహుమతులను సమకూర్చాడు. మల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు పంతులు వారి శంకర్ విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర బాలికల ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్య, పద్మలతో పాటు సైన్సు ఉపాధ్యాయులు, కాలింగ్ టెస్ట్ బాధ్యులు గంప లక్ష్మీనారాయణ సుందరగిరి కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిసి జేఏసి అధ్యక్షులుగా వెంకన్న

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణ బిసి జేఏసి అధ్యక్షులుగా సందెల వెంకన్న నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల హక్కుల కోసం, ప్రయోజనాల కోసం కృషి చేస్తానని అన్నారు. బిసి రిజర్వేషన్ల కోసం సమిష్టి ఉద్య మాల్లో పాల్గొంటానని అన్నారు.

## ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు

**- జెండా ఎగరవేసి పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు**

**సూర్య, ముత్తారం**



ఘనంగా మత్స్యకార దినోత్సవ వేడుకలు. ముత్తారం మండల కేంద్రంలో మత్స్యకార దినోత్సవాన్ని జెండా ఎగరవేసి మత్స్యకార సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పెద్దమ్మతల్లికి మత్స్యకారులు ప్రత్యేక పూజలు నిర్వహించి, మత్స్యకారుల సంక్షేమం, వేట, నీటి సంపద పెంపు కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కుల పెద్ద మనుషులు ఆకుల ఓదెలు, మల్యాల దేవేందర్, పారుపల్లి ముత్తారం సొసైటీ సెక్రెటరీ కుక్కల చంద్రమౌళి, ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ మాట్లాడుతూ ముత్తారం మత్స్యకారులు సంఘ బలం పెంపు, వేటకు అనుకూలమైన నీటి వనరుల పరిరక్షణ, ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్యకార సంక్షేమ పథకాలపై అవగాహన పెంపు గురించి మాట్లాడారు. నీటిమీద ఆధారపడిన మత్స్యకార కుటుంబాల జీవనం మరింత మెరుగుపడాలంటే ప్రభుత్వ సహాయ సూచనలు సమయానికి అందాలని కోరారు. మత్స్యకార దినోత్సవం సందర్భంగా గ్రామంలోని యువ మత్స్యకారులకు పెద్దలు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు తాడవేన మహేందర్,రుద్రవేన శంకర్, మల్యాల బాలు, కలవేన బాలమల్లు, అనుము గోపాల్, అనుము ప్రశాంత్, కలవేన మధుకర్, కలవేన కిరణ్, తూటి ప్రవీణ్, అనుము శ్రీకాంత్, తాడవేన చిన్న రాయమల్లు, అనవేన శంకర్, అనుము కుమార్, ఎరవేన బొందాలు, దేవునూరి సాగర్, గుడి శంకర్, యువకులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ యువకుని మృతి

**సూర్య, బీర్పూర్**



బీర్పూర్ మండలం మంగేళకు చెందిన గంగి విష్ణు వర్ధన్ (20) ఈ నెల 16న కమ్మునూర్ నుండి మంగేలకు స్కూటి పై వెళుతుండగా ప్రమాదవశాత్తు స్కూటీ అదుపుతప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కరీంనగర్ తరలించగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్టు మృతుని తల్లి గంగి పుష్పలత శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 40 శుక్రవారాలుగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం శుక్రవారం చిదురాల హరీస్ కృష్ణ-మౌనిక అలియాస్ (హేమశ్రీ) దంపతుల పెళ్లి రోజును పురస్కరించుకుని వారి కుటుంబ సభ్యులు, వారి కుమారులు రికేష్, నికేష్ లు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారిచే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, సభ్యులు గోనెల అఖిల్, ఆలయ పూజారి ముక్తవరం శ్రీధరాచార్యులు, ముద్దసాని కుమారస్వామి, గోనెల మొండయ్య, గోనెల సాయి చరణ్, నిమ్మల సదయ్య, రాయణవేణి చంద్రయ్య,కర్రె వెంకట నర్సయ్య (డీలర్), కర్రె లచ్చయ్య, కర్రె రాజు, దూలం కనకయ్య, రాయణవేణి రాజు, కొలిపాక కనుకయ్య, భగవత్ బంధువులు, భక్తులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ బిసి జేఏసి కమిటి ఎన్నిక

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ బిసి జేఏసి నూతన కమిటి ఏకగ్రీవంగా తాళ్లపల్లి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎంపికైంది. బిసి జేఏసి కమిటి గౌరవ అధ్యక్షులుగా చందుపట్ల జనార్ధన్, ఆలేటి రవీందర్, బండారి సదానందం, అధ్యక్షులుగా సంధ్యల వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఓడ్నాల ప్రభాకర్, చల్లూరి రఘు చారి, నడిగొట్టి రమేష్, రావుల రాజేష్, ప్రధాన కార్యదర్శులుగా చిలకమారి శ్రీనివాస్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, సహాయ కార్యదర్శులుగా ఇప్పకాయల సాగర్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, గోస్కుల మధుకర్, కూరపాటి రామచంద్రం, మామునూరి ప్రవీణ్, కొలిపాక క్రాంతి కుమార్, కోశాధికారిగా ఆకుల సదానందం, న్యాయ సలహాదారులుగా యతిపతి అరుణ్ కుమార్, కామణి సమ్మయ్య, ప్రచార కార్యదర్శులుగా భారత రజనీకాంత్, గర్రవేణి శ్రీకాంత్, గౌరవ సలహాదారులు వడ్లూరి విజయ్ కుమార్, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి రమేష్ గౌడ్, కొలిపాక శంకర్, కాజీపేట శ్రీనివాస్, ఎర్రబొజ్జ నారాయణ, మొహమ్మద్ ఖాలిద్ హుస్సేన్, కార్యవర్గ సభ్యులుగా ఎనగందుల వెంకన్న, చీకట్ల సమ్మయ్య, దొంత హరికిషన్, మామిడి ప్రభాకర్, మహిళా కార్యదర్శిగా గోస్కుల నాగమణి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సీనియర్ టీచర్లకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

**- యూటిఎఫ్ రాష్ట్రకార్యదర్శి శాంతి కుమారి**

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటిఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా చొప్పదండి మండలంలోని ఉన్నత పాఠశాలలు మరియు గురుకులాలు సందర్శించడం జరిగింది. యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వైద్య శాంతి కుమారి మాట్లాడుతూ 2010 కన్నా ముందు సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలని, పీఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే ప్రకటించాలని,పెండింగ్ బిల్స్ రిలీజ్ చేయాలని,క్లాస్ కి ఒక టీచర్ని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని,సీపిఎస్ విధానం రద్దు చేసి అందరికీ పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని కోరారు. టీఎస్ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ ప్రధాన కార్యదర్శి జావిద్ మాట్లాడుతూ అన్ని మేనేజ్మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ అందించి నగదు రైతు వైద్య సౌకర్యం కల్పించాలని ,రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయులకు నెల మొదటి రోజున జీతాలు చెల్లించాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనాలు చెల్లించాలని సమాన పనికి సమాన వేతనం వర్తింపజేస్తూ బేసిక్ పే ఇవ్వాలని డిమాండ్లు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు భవిత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ కుట్ర తోనే కేటీర్ పై విచారణకు గవర్నర్ అనుమతి

## -జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్

**సూర్య, రాయికల్**

ఈ ఫార్ములా కేసులో గవర్నర్, కేటీఆర్ ని విచారించడానికి అనుమతించడం అంటే కాంగ్రెస్, బిజెపి పార్టీల రాజకీయ కుట్ర అని జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు.రాయికల్ పట్టణంలో బి.ఆర్.ఎస్ నాయకులతో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మూడు నాలుగు నెలలకు ఒకసారి లేదా ఎన్నికల ముందో,ఇంకేదైనా ముఖ్యమైన అంశాన్ని కనుమరుగు చేయడం కోసమో మీడియాలో ఫార్ములా-ఈ అంటూ హడావిడి చేయడం ప్రజల దృష్టి మళ్లించడం రేవంత్‌కు అలవాటు అయ్యిందని,ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అని ఆమె అన్నారు. కేటీర్ గొంతును ఏ విధంగానైనా నొక్కాలని కుట్రపూరితంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఫార్ములా ఈ నిర్వహణలో ఎలాంటి అవినీతి జరగలేదని మీడియాతో చాలాసార్లు కేటీఆర్ చెప్పారని, డబ్బులు అత్యంత పారదర్శకంగా అన్లైన్లోనే బ్యాంక్ ట్రాన్స్ఫర్ చేశాక,అవినీతికి తావు ఎక్కడ ఉందని అన్నారు.ఫార్ములా ఈ రేస్ వల్ల పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణకు ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం ప్రోత్సహిం చేందుకు నిర్వహించబడతాయని అన్నారు. పెట్టుబడుల ఆకర్షణకు అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రాధాన్యతగా భావించి,ఆటోమొబైల్



రంగం ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో తెలంగాణ రాష్ట్రాలను హబ్ గా మార్చాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మొబిలిటీ వీక్ నిర్వహించింద న్నారు.ఈ వారోత్సవాల్లో భాగంగానే ఫార్ములా ఈరేస్ నిర్వహించడం జరిగిందన్నారు. ఒకవేళ ఎలక్టోరల్ బాండ్స్ అంశాన్ని కనుక రేవంత్ సర్కార్ అవినీతి కింద చూపించాలనుకుంటే, అందరికంటే ఎలక్టోరల్ బాండ్స్ పొందినందుకు ఆయన బిగ్ బాస్ మోడీ,స్మాల్ బాస్ రాహుల్ గాంధీ ఇద్దరిని అరెస్టు చేయవలసి ఉంటుందని అన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న పరిస్థితి వల్ల రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాలన్న కూడా పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో హైదరాబాదులో కి అనేక పట్టుబడులు వచ్చాయని మోస్ట్ లివబుల్ సిటీగా హైదరాబాద్ కు వరుసగా ఐదుసార్లు అవార్డు అందుకున్న ఘనత కేటీఆర్ కి చెందిం దని ఆమె అన్నారు.ఫార్ములా ఈ రేస్ హైదరాబా దులో నిర్వహించడం వల్ల హైదరా బాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగిందన్నారు. కేటీఆర్ పై కక్ష సాధింపు చర్యలు పాల్పడుతుందని అనడానికి ఫార్ములా ఈ రేస్ కేసు ఒక ఉదాహరణ అని,దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డికి అభివృద్ధి చేతగాక,ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల దృష్టి మరల్చి,ఈ ఫార్ములా కేసు విచారించడానికి గవర్నర్ ఆమోదించడం అంటే కాంగ్రెస్,బిజెపి ఇద్దరు కలిసి కెసిఆర్ ప్రతిష్టను దిగజార్చాలని చూస్తున్నారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే పరిస్థితి లేదని,కెసిఆర్ ని,కేటీఆర్ ని బద్నాం చేయాలని బిజెపి,కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి కుట్ర పన్నుతున్నాయని అన్నారు. నాయకుడు అంటే కక్ష సాధింపు చర్యలు కాదని,ఇచ్చిన హామీలు ప్రజలకు అమలు చేయాలని అన్నారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా కూడా కేటీఆర్ ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతు గా ఉంటారని ప్రజల పక్షాన పోరాడుతారని ఇలాంటి కేసులకు భయపడేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఏలేటి అనిల్ కుమార్,మండల అధ్యక్షుడు బర్కాం మల్లేష్,కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మరంపెల్లి రాణి సాయి కుమార్,రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్,మాజీ కౌన్సిలర్ లు సాయి కుమార్,సువర్ణ,నాయకులు శ్రీరాముల సత్య నారాయణ, రాజేందర్ గౌడ్,లింగం గౌడ్,రాం చంద్రం,వినోద్,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కోర్టు,పోలీస్ కార్యాలయాలను
# సందర్శించిన విస్డం విద్యార్థులు

**రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన విజ్డం హై స్కూల్ విద్యార్థులు ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా శుక్రవారం జిల్లా కోర్టు,పోలీస్ కార్యాలయాలను సంద ర్శించారు. గంటన్నరసేపు కోర్టులో జరిగే కేసుల విచారణ, న్యాయవాదుల వాదోపవాదాలు,జడ్జి తీర్పునిచ్చే విధానాన్ని విద్యార్థులు గమనించారు.కోర్టు ఆవరణలోని రికార్డ్ రూమ్,సెక్షన్ రూమ్ లలో కేసులకు సంబంధించిన ఫైల్స్ ను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ కార్యాలయం, జిల్లా ప్రధాన పోలీస్ కార్యాలయాలను సందర్శించి వివిధ రకాల సేవలు సమస్యల పరిష్కారాల గురించి సంబంధిత అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండె ంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం పుస్తకాలలో చదువు మాత్రమే కాకుండా,ఇలాంటి ఎడ్యుకేషన్ టూర్ ల ద్వారా విజ్ఞానం తో పాటు మంచి,చెడు ల మధ్య తేడాలు,నేరాల మీద వాటికి విధించే శిక్ష ల మీద అవగాహన,సమాజం లో విద్యార్థులకు ప్రశ్నించే తత్వం,ఉన్నత అధికారులతో ప్రవర్తించే తీరు,వారితో పని తీసుకోవడంలో అవగాహన తో పాటు జీవితంలో ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకుని,ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ కార్యకర్త అనారోగ్యంతో మృతి

**సూర్య/ఎండపల్లి / వెల్గటూర్**



వెల్గటూరు మండలంలో నిషాకపూర్ గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ .కొప్పుల ఈశ్వర్ అభిమాని శుక్రవారం తెల్లవారుజా మున షాకాపూర్ గ్రామంలో తీర్థాల చిన్నక్క అనారోగ్యకారణంగా మరణించడం జరిగింది. ఆకల మరణానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రగఢ సంతాపం తెలియ జేసి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఉద్యమ సమయం నుండి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీ లో క్రియాశీ లపాత్ర పోసించారు.అని గ్రామాని కీ ఎప్పుడు వచ్చిన జై తెలంగాణ అని పలకరించేది అని తెలియజేసారు. చిన్నక్క అంతిమయాత్రలో మాజీ వ్యవసా య కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, పాల్గొని వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలసాని రవి గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## తపస్ బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ బలోపేతానికి ఉపాధ్యాయు లు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. శు క్రవారం వివిధ మండ లాలకు సంబంధించిన మండల ఎన్నికలు జరిగాయి. జిల్లా కేంద్రంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల ఆవరణలో మంథని, రామగిరి, ముత్తారం, కమాన్ పూర్, పెద్దపల్లి, పాలకుర్తి, అంతర్గా ం, రామగుండం మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల నియామకం జరిగింది. మంథని మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బొబ్బల ఉమాపతి రెడ్డి, శంకరయ్య, ముత్తారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లుగా ముదుగంటి సతీష్ రెడ్డి, గంధం రమేష్, రామగిరి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఆకుల శ్రీని వాస్, వీరాస్వామి, కమాన్ పూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లుగా నాగరాజు, సంతోష్, పెద్దపల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లుగా బాలసంకుల అనిల్ ప్రసాద్, రాజేందర్, పాలకుర్తి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చెట్ల గణేష్, రాజేష్, అంతర్గాం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కన్నోజు రామేశ్వర్, దివాకర్, రామగుండం మండ ల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గా గోపి క్రిష్ణ, ఐత రాజేష్ ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఎన్నికల అధికారు లుగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోనగిరి దేవయ్య, జోన్ ఇంచార్జీ తపస రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ రావు ఎన్నికలు నిర్వహించారు. వివిధ మండ లాల కాంప్లెక్స్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, జిల్లా అధ్యక్షుడు ముస్కుల సునీల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్యాల శ్రీనివాస్ రావు, జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బాల్య వివాహ రహిత సమాజం
# కోసం అవగాహన కార్యక్రమం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ ) లో బాల్యవివా హాల పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. మహి ళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం, నుండి ఉద్యోగులు బాల్య వివాహాలపై పాఠశాలల్లోని విద్యార్థులకి ప్రత్యేక అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మా యిలు మానసికంగా బలహీనపడతారన్నారు. బాల్య వివాహాల వల్ల శారీర కంగా జరిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించడం జరిగింది. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయా లని టోల్ ఫ్రీ నెంబర్స్ 181, 14567, 1930, పోక్సో చట్టం గురించి వివరించారు. బైక్ కావాలా భవిష్యత్తులో ఇలా పైకి ఎదగాలి అనే విషయాలు సూచించారు, చిన్న వయ సులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకా రం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సురేష్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బాలల పరిరక్షణ విభాగ , అశ్విని మహిళా సాధికారత కేంద్రం, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పి సూర్య ప్రకాష్, పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు పాఠశాలల సిబ్బంది, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కోడళ్ళకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సీనియ ర్ సిటిజెన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లా లోని జగిత్యాల పట్టణం, బీర్పూర్, మల్యాల, పెగడపల్లి, గొల్ల పల్లి మండలాలకు చెందిన వివిధ గ్రామాల కొడుకులు, కోడళ్ళను వారి వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదుల పై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా, నిరాదరణ కు గురి చేస్తే వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ రెవిన్యూ డివిజనల్ అధికారి 6 నెలలకు పైగా జైలు శిక్ష వేస్తారని, తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే వాటిని తిరిగి ఆ తల్లిదం డ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్ కు ఉందని హితభోదలు చేస్తూ హెచ్చరించారు. ధీంతో ఒప్పంద పత్రాలు రాసిచ్చి వెంట తీసుకెళ్లారు. కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి. హన్మంత్ రెడ్డి, వెల్మల ప్రకాష్ రావు,ఇంద్రయ్య, కరుణ,లు పాల్గొన్నారు.

## కూస కుటుంబానికి ఈద పరామర్శ

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలోని ఊషన్న పల్లి గ్రామానికి చెందిన కూస రాజు, కూస సతీష్ లను రాష్ట్ర ఫార్మర్ ఐడీసీ చైర్మన్ ఈదశంకర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఇటీవల కూస రామ న్న అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిం చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామన్న మృతికి గల కారణాలను అడిగి తెలుసుకు న్నారు. ఆయన వెంట బైరం రమేష్, బాల శివప్రసాద్, ముస్కు శ్రీనివాస్, ఆవుల తిరుపతి, నేదురు రమేష్, కొనుకటి శ్రీకాంత్, ముస్కు సంజీవులు, ఆవుల జైపాల్, ముస్కు రామన్న, కూస ఎర్రయ్య, తదితరులున్నారు.

## వసతి గృహ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం లోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం విద్యార్థులకు శుక్రవారం తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వరరావు దుప్పట్లను, దుప్ప ట్లను అందజేశారు.హాస్టల్ విద్యార్థులకు చలి తీవ్రత ఎక్కువగా ఉన్నందున ప్రభుత్వం అందించే దుప్పట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు చాలా సంతోషాన్ని వ్యక్తం చేసి ప్రభుత్వానికి మరియు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు . ఈ సమా వేశంలో కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ పుల్లూరి జగదీశ్వర్ రావు, వసతి గృహ సంక్షేమాధికారి సత్యనారాయణ, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో శాస్త్రీయ,తాత్విక ఆలోచనల అభివృద్ధికి:చెక్ ముకి పరీక్ష..

**- ఉమ్మడి జిల్లా జనవిజ్ఞాన కన్వీనర్ రామరాజు..**

సూర్య, బోయినిపల్లి.

మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతం అయిందని వెంకట్రావుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య తిరుపతి మాట్లాడుతూ సైన్స్ వల్ల మానవాళికి ఉపయోగపడే అనేక ఆవిష్కరణలు జరుగుతున్నాయి విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఎదగాలని కోరారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ చెన్న మాధవుని రామరాజు మాట్లాడుతూ విద్యార్థులలో పాఠశాల స్థాయి నుంచి తాత్విక ఆలోచనలు సృజనాత్మకతను శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించడానికి ఈ చెకుముకి టాలెంట్ టెస్ట్ ఉపయోగపడుతుంది. విద్యార్థులను ప్రశ్నించే తత్వాన్ని పెంపొందింప చేస్తుంది, చెకుముకి



అనగా ఆదిమానవుడు నిప్పు కనుక్కునే సందర్భంలో రెండు రాళ్ళను రాపిడికి కురిచేసి నప్పుడు చెకుముకి శబ్దంతో నిప్పు కనుగొనడం జరిగింది కాబట్టి చెకుముకి టాలెంట్ టెస్ట్ అనే పేరు పెట్టడం జరిగింది,ముఖ్యంగా పాఠశాల స్థాయి నవంబర్ 7 నాడు సివి రామన్ జయంతి పురస్కరించుకొని పాఠశాల స్థాయి చెక్క ముక్క టాలెంట్ టెస్ట్ ను ప్రారంభించడం జరిగింది. మండల స్థాయి నవంబర్ 21 సివి రామన్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాలు చేయడం జరిగింది. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని మూఢనమ్మకాలు విడనాడాలని తెలియజేశారు. తేది 21.11.2025 శుక్రవారం రోజున నిర్వహించినటువంటి బోయినిపల్లి మండలస్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులో జిల్లా పరిషత్ హైస్కూల్ కోదురుపాక విద్యార్థులు మోడల్ స్కూల్ బోయినిపల్లి విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక కాబడినారని బోయినిపల్లి మండల జన విజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కన్వీనర్ గుండు నర్సయ్య కో కన్వీనర్ వెంకటరమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, కే రాములు జి రమేష్ ఎం పద్మావతి మధుసూదన్ రావు సురేందర్ రెడ్డి మొదలైన ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ధర్మారం సంక్షేమ హాస్టల్‌లో 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం

**- విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ**

సూర్య, కోనరావుపేట



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండలంలోని ధర్మారం ఎస్సి సంక్షేమ హాస్టల్‌లో 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహ రావు ఆధ్వర్యంలో హాస్టల్‌లో ఉన్న 59 మంది విద్యార్థులకు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాల్యాల దేవయ్య శుక్రవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., చలి కాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చల్మెడ లక్ష్మీ నరసింహ రావు దుప్పట్లు అందించారని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల విద్య, సంక్షేమానికి తోడ్పాటును కొనసాగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ప్యాక్స్ వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి,మాజీ సర్పంచ్ లు గోవు పర్శరాములు,వంశీ రావు,మాజీ ఎంపిటిసి బొడ్డు చంద్రయ్య,నాయకులు గున్నాల లక్ష్మణ్,నాగుల రాజు,అరె మహేందర్,పోట్లపల్లి గోపాల్ రావు,వెంగలి బుగ్గయ్య,సిద్ధంశెట్టి శ్రీనివాస్,కొమ్ము ఎల్లయ్య,తాళ్లపల్లి శంకర్,శివతేజ రావు పొన్నం పర్శరాములు,గంగుల ప్రశాంత్, బొడ్డు శంకర్,వెలిశాల రమేష్, హాస్టల్ వార్డెన్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- సంస్కృత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ**

సూర్య, వేములవాడ:

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్న సంస్కృత పాఠశాలను శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వసతులు, భోజనం, ఫలహారాల నాణ్యత, ఉపయోగిస్తున్న సామాగ్రి తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన భోజనం, అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.

**- అల్పాహారంపై ఆది ఆగ్రహం**

విద్యార్థులకు తయారు చేసిన కిచిడీని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఉమేష్, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓ జయకుమారి, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సింగిలివిండో చైర్మన్ బాధ్యతలు చేపట్టిన తిప్పని శ్రీనివాస్.

సూర్య, చందుర్తి.



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు తీర్పుమేర జిల్లా సహకార అధికారి ఆదేశానుసారం చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక సింగిల్ విండో చైర్మన్ పదవి కాలం పొడిగించడంతో చైర్మన్ పదవి బాధ్యతలు తిప్పని శ్రీనివాస్ శుక్రవారం రోజున పాలకవర్గ సభ్యులతో కలిసి చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ పుల్కాం మోహన్, డైరెక్టర్లు చింతపంటి రామస్వామి, గుడిసె రమేష్, మొగిలి రవి, నగరం శంకర్, లక్ష్మణ్, సింగిల్ విండో సీఈవో శ్రీ వర్ధన్ తదితరులు ఉన్నారు.

## గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల పట్టివేత.

సూర్య, ఓదెల

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన నిందితుల అరెస్ట్ వివరాలు సీఐ జి సుబ్బారెడ్డి శుక్రవారం రోజు వెల్లడించారు. గ్రామ శివారులో గల వ్యవసాయ మార్కెట్ వద్ద పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ఆధ్వర్యంలో వెహికల్స్ చెకింగ్ చేస్తుండగా ఒక మోటార్ సైకిల్ పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతూ పోలీసులను చూసి ఆ వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించగా, వారిని అదుపులోకి తీసుకొని విచారించడంతో మొగ్గ%శీ%పూర్ గ్రామానికి మీసాల సిద్ధార్థ , తాండ్ర ప్రశాంత్ లుగా గుర్తించిన పోలీసులు తమదైన శైలిలో విచారించగా ఓదెలలో గల స్కూలు ,కాలేజీల వద్ద గంజాయి అమ్మడానికి వచ్చినట్టు తెలియ చేయగా వారిని వద్ద ఉన్న 460 గ్రాముల ఎండు గంజాయి , ఒక మోటార్ సైకిల్, ఒక మొబైల్ ఫోన్ లు స్వాధీనం చేసుకుని నిందితులపై పై కేసు నమోదు చేసినట్లు పరారీలో ఉన్న న్యాతారి యువ కృష్ణ కోసం గాలిస్తున్నట్లు సీఐ సుబ్బారెడ్డి తెలిపారు.

## ఎంపీ వంశీకృష్ణను కలిసిన కాంగ్రెస్ నాయకులు

సూర్య, జూలపల్లి

పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణను అబ్బాపూర్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ధర్మారంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ధర్మారం మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారా ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ప్రమర్శించడానికి వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను ధర్మారం మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి జూలపల్లి మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు కొమ్ము రాజేష్ తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో అడిచర్ల రాజేశం,కత్తర్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడుగా ఆకుల శ్రీనివాస్

సూర్య, సెంటినరీ కాలనీ



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస) రామగిరి మండల శాఖ అధ్యక్షుడుగా ఆకుల శ్రీనివాస్ ఎన్నికైనారు.తపస వివిధ మండలాల ఎన్నికలు పెద్దపల్లిలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాల ఆవరణలో జరిగాయి. రామగిరి, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నికలు నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి ఎన్నికలకు ఎన్నికల అధికారులు గా భోనగిరి దేవయ్య, జగిత్యాల జిల్లా అధ్యక్షులు,జోన్ ఇంచార్జీ రాష్ట్ర కార్యదర్శి వెంకటరమణ రావు హాజరయ్యారు. రామగిరి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఆకుల శ్రీ నివాస్(కల్వచెర్ల), ఎల్టెం వీరాస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో వివిధ మండలాల కాంప్లెక్స్ కన్వీనర్లు,కో-కన్వీనర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం

సూర్య, శంకరపట్నం



ప్రపంచ మత్స్య కార్మిక దినోత్సవం సందర్భంగా శంకరపట్నం మండలం గద్దపాక గ్రామంలో శుక్రవారం మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. సంఘ అధ్యక్షులు భూమ రవీందర్ జెండా ఆవిష్కరించి దినోత్సవాన్ని ప్రారంభించారు. మత్స్య కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సహించే విధానాలను మరింత బలపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గద్దపాక మాజీ ఎంపిటిసి భూమ సంపత్, సంఘ నాయకులు భూమ శ్రీనివాస్, సంపత్, రమేష్, మొగిలి, శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

**- తాడికల్‌లో...**

తాడికల్ గ్రామంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. కరీంనగర్ టిఎంపిఎస్ ప్రధాన కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు రాణవేణి మల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిఎంపిఎస్ నాయకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

సూర్య, హుజురాబాద్



స్థానిక సంస్థలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ బిసి జేఏసి ఆధ్వర్యంలో హుజూరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ సాయి కృష్ణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డిలో డిక్లేర్ చేసిన ప్రకారంగా బిసిలకు 42 శాతాన్ని చట్ట ప్రకారము అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. తమ హక్కులను రాజ్యాంగం ప్రకారం తాము సాధించుకునే అంతవరకు నిరంతరం రాష్ట్ర శాఖ ఆదేశానుసారం బిసి జేఏసి పక్షాన ఆందోళన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసి అఖిలపక్ష నాయకులు చందుపట్ల జనార్దన్, సందెల వెంకన్న, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బండారి సదానందం, చేరాల మనోహర్, సొల్లు బాబు, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఓడ్నాల ప్రభాకర్, భారత ప్రభాకర్, బోడ్డుల రాజ్ కుమార్, ఎర్రబొజ్జ నారాయణ, బండారి శ్రీనివాస్, చల్లూరి రఘు చారి, తునికి సమ్మయ్య, సహదేవ్, నడికుడి రమేష్, ముష్కం తిరుపతి, కందుల సందీప్ కుమార్, గోస్కుల నాగమణి, మధుకర్, కానుగంటి శ్రీనివాస్, కొలిపాక క్రాంతి, ప్రవీణ్ కుమార్, గరవేన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సోక్లస్ట్-2025 క్రీడలను ప్రారంభించిన ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.రాధాకృష్ణ

**- ఘనంగా ప్రారంభమైన సోక్లస్ట్ ఆటలు.**

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థ చైర్మన్ %ఐ% ఎం.డి ఎన్.బలరాం చొరవతో టెన్నిస్ పోటీలు మందమర్రి ఏరియాలోని స్థానిక ఇల్లందు క్లబ్ లో సో క్లస్ట్ క్రీడలు %-%2025 ను ఏరియా జనరల్ మేనేజర్ నాలజాల.రాధాకృష్ణ మందమర్రి సేవ సమితి అధ్యక్షురాలు శ్రీమతి వాణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల నుండి విచ్చేసిన ఆఫీసర్లు,వారి కుటుంబ సభ్యులకు స్వాగతం తెలిపారు. ఈ సోక్లస్ట్ ఆటలు తేదీ 21.11.2025 నుండి 23.11.2025 బహుమతి ప్రధానోత్సవంతో ముగియనుందని అన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవానికి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం విచ్చేయ నున్నట్లు వారు తెలియజేశారు. ఈ సోక్లస్ట్ ( సింగరేణి ఆఫీసర్స్ క్లబ్స్ షటిల్, టేబుల్ టెన్నిస్, టెన్నికాయిట్,) ఆటలకు అనుమతి ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం, సంస్థ డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్.బలరాం ఆదేశాల మేరకు ఈ సంవత్సరం సోక్లస్ట్-2025 ఆటలలో షటిల్, టేబుల్ టెన్నిస్, టెన్నికాయిడ్ తోపాటు లాన్ టెన్నిస్ క్రీడను కొత్తగా చేర్చడమైనదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం కందుల.రఘు కుమార్, జి.ఎం,శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ ముని గంటి.శ్రీనివాస్, బెల్లంపల్లి జనరల్ మేనేజర్ ఎం.విజయ భాస్కర్ రెడ్డి, ఎస్.ఓ.టు జి.ఎం జి.లలితేంద్రప్రసాద్, సీ.ఎం ఓ.ఏ.ఐ ప్రసిడెంట్ రమేష్, ఏజెంట్ ఎస్.కె (సో క్లస్ట్ కోఆర్డినేటర్)ఎం.డి.అబ్దుల్ ఖాదీర్,డీ.జీ.ఎం పర్సనల్ అశోక్, అన్ని ఏరియాల సీనియర్ అధికారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక ఉన్నతికి తోడ్పాటు

## - ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ

**సూర్య, వేములవాడ**

మహిళల ఆర్థిక ఉన్నతికి తోడ్పాటు ఇస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, అర్బన్ మండలంలో రుద్రావరం గ్రామాల్లో మహిళా ఉన్నతి. తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఆనాడు పేద ప్రజలకు గరీబి హఠావో, బ్యాంకుల ఉన్న జాతీయకరణ లాంటి పథకాలు



ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేశారని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.

**- ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి**

ముంపు గ్రామాల ప్రజలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ముంపు గ్రామాల పరిధిలో 4696 ఇందిరమ్మ ఇళ్ల కింద 5 లక్షల మంజూరు పత్రాలు ప్రజలకు పంపిణీ చేశామని చెప్పారు. ముంపు గ్రామాల ప్రజల బాధలు తెలిసిన వాడిగా ముంపు గ్రామాల సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు. ఇందిరా మహిళా చీరల ఉత్పత్తి ఆర్డర్లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సాధికారతకు ఉపయోగపడుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్హులైన మహిళలకు అందజేసే చీరలు జిల్లాలో ఉత్పత్తి కావడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,ప్యాక్స్ చైర్మెన్ రేగలపాటి కృష్ణదేవరావు,డీఆర్డీఓ శేషాద్రి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్,పిల్లి కనకయ్య,మాజీ సర్పంచ్లు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 లో ఈ.ఎస్.ఐ పై అవగాహన కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి రామగుండం -2 జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య కోరిక మేరకు రామగుండం ఈ.ఎస్.ఐ (ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ యాక్ట్) ప్రతినిధులైన బ్రాంచ్ ఇంచార్జి మేనేజర్ ఈ.కిరణ్ కుమార్, క్యాషియర్ బి.నరేష్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఎస్ఐ చట్టం 'ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ యాక్ట్' అమలు విషయంపై విస్తృతంగా చర్చించడంతో పాటు, కాంట్రాక్టర్ ఉద్యోగులకు లభించే లాభాలు, సౌకర్యాలు, కాంట్రాక్టర్లు తప్పనిసరిగా అమలు చేయవలసిన నిబంధనలు వివరంగా తెలియజేశారు. ఉద్యోగుల సామాజిక భద్రత, వైద్య సదుపాయాలు, కుటుంబ సంక్షేమం దృష్ట్యా ఈఎస్ఐ చట్టం అమలు ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. సమావేశంలో డివైపియం పర్సనల్ వంశీ, వకిల్ పల్లె సంక్షేమాధికారి నరేష్, సివిల్ ఈ.ఈ ప్రతాపగిరి.రాజు, మహమూద్, శ్రీనివాస్, సివిల్,ప్రియాంక, సాయి తేజ,బియంఎస్ యూనియన్ ఆర్ జి -2 బ్రాంచి సెక్రటరీ కుమారస్వామి, బత్తిని శరత్, సుంకరి విజయ్, తన్నీర్ రమేష్, అర్జున్ నాయక్, ప్రిన్సిపల్ ఎంప్లాయిర్స్,కాంట్రాక్టర్‌లు పాల్గొని ఈఎస్ఐ చట్టం అమలు విషయంలో పూర్తి సహకారం అందించేందుకు అంగీకరించారు.

## మత్స్యకారుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**



మత్స్యకారుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎనలేని కృషి చేస్తుందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం నవంబర్ 21 ని ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ సందర్భంగా పెగడపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సారయ్య గౌడ్ మాట్లాడుతూ పూర్వము మత్స్యకారులు సంచార జాతులుగా పండ్లు ఫలాలు విక్రయించి జీవనం కొనసాగించే వారన్నారు. మత్స్యకారులు దేశంలోని 29 రాష్ట్రాలలో ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానము, వివిధ రకాల కుల ప్రాతిపదికన జీవనం కొనసాగిస్తున్నారు. మండలంలోని పెగడపల్లి లో మత్స్యకారుల ప్రపంచ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు ల ఆధ్వర్యంలో చెరువులు, కుంటలకు అనేక నిధులు కేటాయించి మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పెండం సతీష్, డైరెక్టర్లు తూడి శ్రీకాంత్, తూడి నరేష్,మాజీ అధ్యక్షులు ఈర్ల శ్రీనివాస్, కలవేన ఓదెలు, కలవేన రమేష్, వైస్ ప్రెసిడెంట్ రాజయ్య,సదయ్య, అరెల్లి రమేష్, గొడుగు రాజ కొమురయ్య,లక్ష్మణ్, నక్కల కొమురయ్య, నూనెటి కుమార్ యాదవ్, కూకట్ల నవీన్, పత్తి సరక్క, పింగిలి మల్లారెడ్డి, శ్రీకాంత్, బూర్ల తిరుపతి, కొండ రాజ్ కుమార్, కురుమ సంఘం అధ్యక్షులు బాలయ్య,మేకల సాయిలు, మియాపూర్ సతీష్, నాగుల నారాయణ, వీరగోని భాస్కర్,విలేజ్ సెక్రెటరీ శంకర్, గట్టు రాజయ్య, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన విత్తన బిల్లు ముసాయిదాపై చర్చ గోష్టి...

**సూర్య - పెద్దపల్లి రూరల్**



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో గల తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ వారి ఆధ్వర్యంలో మండలంలోని బ్రాహ్మణపల్లి రైతు వేదికలో నూతన విత్తన బిల్లు, 2025 ముసాయిదా మీద భాగస్వామ్యులందరినీ (శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, విత్తన ధ్రువీకరణ సంస్థ అధికారులు, సీడ్ మెన్ అసోసియేషన్ సభ్యులు, రైతు ఉత్పత్తి దారుల సంఘం ప్రతినిధులు మరియు రైతులు) కలిపి చర్చ గోష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్ నూతన విత్తన బిల్లు 2025 ముసాయిదాలో అందరి అభిప్రాయాలు చెప్తూ, భవిష్యత్తులో రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించే విధంగా చూడాలని తెలిపారు . తదుపరి తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్, శాస్త్రవేత్త, డా. ఎం. రాజేంద్రప్రసాద్, నూతన విత్తన బిల్లు 2025 ముసాయిద గురించి వివరంగా పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. చర్చా గోష్టి ద్వారా కార్యక్రమానికి వచ్చిన అందరూ భాగస్వామ్యుల నుండి అభిప్రాయ సేకరణ తీసుకోని వ్యవసాయ పరిశోధన స్థానం, కూనారం, డాక్టర్ సతీష్ చంద్ర, సీనియర్ శాస్త్రవేత్త, సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహా సంచాలకులు శ్రీనాథ్, శ్రీ కాంత రావు, శ్రీమతి అంజని, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్, డా. హరి కృష్ణ. బి., డాక్టర్ ఎం. రాజేంద్రప్రసాద్, శాస్త్రవేత్త, తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్, వ్యవసాయ పరిశోధన స్థానం, కూనారం,డాక్టర్ సతీష్ చంద్ర, సీనియర్ శాస్త్రవేత్త, అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్. ఓ. సంపత్, విత్తన ధ్రువీకరణ సంస్థ, కరీంనగర్ సీడ్ సర్టిఫికేషన్ ఆఫీసర్ కిషోర్, మండల వ్యవసాయ అధికారులు, మండల ఉద్యానవన అధికారులు, సీడ్స్ మెన్ అసోసియేషన్ సభ్యులు మరియు రైతు ఉత్పత్తి దారుల సంఘం ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

## బీరన్న దేవాలయానికి విగ్రహాల కోసం సాయం

**సూర్య, వీణవంక**

బీరన్న దేవాలయ విగ్రహాల కోసం ఎన్నారై హరిన్ రెడ్డి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. వీణవంక మండలంలోని కోర్కల్ గ్రామంలో నిర్మించినటువంటి దేవాలయంలోని విగ్రహాలకు అదే గ్రామానికి చెందిన ఎన్నారై కర్ర హరిన్ రెడ్డి తమ వంతు స్వయంగా లక్ష రూపాయలు అందజేశారు. ఆయనకు గ్రామ ప్రజలు శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు గ్రామ అభివృద్ధి కొరకు తమ వంతు సహకారాలు అందజేయాలని ఆయన కోరారు.



## మత్స్యకారుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి

**- మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య**

**సూర్య - పెద్దపల్లి రూరల్**




మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను సమష్టిగా ఎదుర్కొంటూ ఐక్యతను చాటుకోవాలని మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య పిలుపునిచ్చారు. ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మత్స్య పారిశ్రామిక సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొలిపాక నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మత్స్య కార్మికులకు ఎలాంటి సంక్షేమ పథకాలు దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం ముదిరాజులకు,మత్స్య కార్మికుల కోసం మత్స్య సంపదను పెంచడానికి ఏటా కోట్లాది సంఖ్యలో చేప పిల్లలు,రొయ్యల పిల్లలను ఉచితంగా సరఫరా చేసిందని,చేపలు పట్టే,అమ్మేందుకు అవసరమైన వలలు,మోపెడ్‌లు,ఆటోలు వంటి ఆధునిక పరికరాలను 75 శాతం వరకు సబ్సిడీపై అందించిందని వివరించారు. ముదిరాజ్ భవన నిర్మాణం కోసం హైదరాబాద్‌లో ఐదెకరాల స్థలం కేటాయించి మత్స్యకారుల ప్రమాద బీమా మొత్తాన్ని రూ.6 లక్షలకు పెంచిందని, మత్స్యకారుల జీవనోపాధి కోసం పంచాయతీ చెరువులను మత్స్య శాఖకు బదిలీ చేసిందని గుర్తు చేశారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమకు ఎలాంటి పథకాలు ప్రవేశ పెట్టలేదని,ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కొత్తపల్లి మత్స్య పారిశ్రామిక సంఘం గ్రామ అధ్యక్షులు కలవేణి రాజయ్య, ఉపాధ్యక్షులు కలవేణి శ్రీనివాస్, కోశాధికారి చాట్ల సాధయ్య, డైరెక్టర్లు శనవేణి నాగరాజు, కలవేణి రాజు, కలవేణి శ్రీనివాస్, కలవేణి ఓదెలు, కలవేణి రాము, కలవేణి మల్లయ్య, కలవేణి సంపత్, చొప్పరి శంకర్ ,సబ్బు మల్లయ్య,కలవేణి రాజయ్య కలవేణి శ్రీనివాస్ కలవేణి రాజేశం, కొత్తపల్లి గ్రామం యువకులు బాలసాని క్రాంతి, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్‌కు సత్కారం

**- కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన శ్రీ రాజరాజేశ్వర ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను మహాలింగేశ్వర గార్డెన్స్ లో ఘనంగా సన్మానించారు. అనంతరం వేములవాడ పట్టణ చెందిన బిజెపి నాయకులు, వేములవాడ ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షులు సరిపెల్లి కార్తీక్,లిక్కిడి జితేందర్ ఆధ్వర్యంలో వారి మిత్రబృందం 50 మంది ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి విప్ ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి స్వాగతించారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించండి

**- ఎంపీకి వినతి పత్రం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రాష్ట్రంలో బీసీలకు స్థానిక ఎన్నికల లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్, మంథని డివిజన్ బీసీ సంఘం తోట రాజ్ కుమార్‌లు వినతిపత్రం అందించారు. శుక్రవారం రాత్రి కమాన్ పూర్ కు ఎంపీ రాగా వారు కలిసి వినతి పత్రం అందించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు.

## రోహిత్ కుటుంబాన్ని పరామర్శించిన పెద్దపల్లి ఎంపీ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కుందారపు రాజ్ కుమార్ (రోహిత్) కుటుంబ సభ్యులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ పరామర్శించారు. శుక్రవారం రాత్రి కమాన్ పూర్ లో ఆయన పర్యటించారు. స్థానిక నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు.

# రోడ్లను బాగు చేయాలంటూ బీఆర్ఎస్ ధర్నా

**- మానకొండూరు రోడ్లు యమలోకానికి దార్లు - బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు: జివి రామకృష్ణారావు**



**సూర్య - మానకొండూర్ :**
మానకొండూరు మండలంలో అధ్వానంగా ఉన్న రోడ్లన్నీ బాగు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో మానకొండూరు పల్లె మీద వరంగల్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోడ్లన్నీ వెంటనే బాగు చేయాలని లేదంటే రాజీనామా చేయాలని నినదించారు. మానకొండూరు పోలీసులు చేరుకొని రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులను విరమింప చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు పాల్గొని మాట్లాడారు.రోడ్ల పనులు వెంటనే చేపట్టాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మానకొండూరు మండలంలో రహదారులన్నీ అధ్వానంగా మారాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లయిన రోడ్లు వేయడం లేదని, మరమ్మతులు చేపట్టడం లేదని ఆరోపించారు. రోడ్లు గుంతల మయం కావడంతో ప్రమాదాలు తరచూ జరుగుతూ ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, గాయపడి వికలాంగులుగా మారుతున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కవ్వంపల్లి సత్యనారాయణ పాదయాత్ర చేపట్టి రోడ్లపై విమర్శలు చేశారని, ఇప్పుడు అదే రోడ్ల విషయాన్ని తాము ఎమ్మెల్యే కవ్వంపల్లిని ప్రశ్నిస్తున్నామని అన్నారు. వెంటనే రోడ్లు వేయించాలని లేనిపక్షంలో ఎమ్మెల్యే పదవికి కవ్వంపల్లి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ రాస్తా రోకో కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ నాయకులు గడ్డం నాగరాజు, రామంచ గోపాల్ రెడ్డి, శాత రాజ్ యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, పారునంది కిషన్, పిట్టల మధు, దేవ సతీష్ రెడ్డి,ఉండింటి శాంసన్,ఈశ్వర్ రెడ్డి,ఎడ్ల సతీష్, అడప శ్రీనివాస్, గుర్రం కిరణ్ గౌడ్, అనిల్,రమేష్,సందీప్,రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బిక్కనూర్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా తునికి ప్రత్యూష

**సూర్య- బిక్కనూర్**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా డిసెంబర్ లో నిర్వహించే సర్పంచ్ ఎన్నికల బరిలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తునికి ప్రత్యూషను పార్టీ వర్గాలు ఎంపిక చేసినట్లు సమాచారం. సర్పంచ్ ఎన్నికలు పాత పద్ధతిలోనే నిర్వహిస్తుండడంతో ఒకవేళ బీసీ మహిళకు అవకాశం దక్కితే ప్రత్యూష పోటీ చేయడం ఖాయంగా కనిపిస్తుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి దీటుగా పోటీనిచ్చే అవకాశం ఉండడంతో పాటు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆశీస్సులు పుష్కలంగా ఉండడంతో సర్పంచ్ గా బరిలోకి దిగాలని యోచిస్తుంది. పట్టణ తాజా మాజీ సర్పంచ్ తునికి వేణు సతీమణి కావడంతో పాటు గ్రాడ్యుయేట్ పూర్తిన ఆమెకు పట్టణ సమస్యలపై పూర్తి అవగాహన ఉండడం కలిసొచ్చే అంశం. అలాగే ప్రత్యూష గతంలో ఏబీవీపీ జిల్లా నాయకురాలుగా పనిచేశారు. ప్రస్తుతం కేజీవిపి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా బోధిస్తున్నారు. అలాగే పట్టణంలో అధిక సంఖ్యలో ఉన్న ఎస్సీ ఓటర్లు ఆమె వైపు మొగ్గుచూపే అవకాశం ఉండడంతో ప్రత్యూష విజయం ఖాయమని పార్టీ నమ్మకంతో ఉన్నట్లు చెబుతున్నారు. ఒకవేళ రిజర్వేషన్ బీసీ జనరల్ గా కేటాయించిన తునికి ప్రత్యూష పేరును పార్టీ ఫైనల్ చేయనున్నట్లు సమాచారం.. ఇప్పటికే సర్పంచ్ అభ్యర్థిగా చాప కింద నీరుల ఆమె భర్త మాజీ సర్పంచ్ తునికి వేణు, అతని అనుచరులు ప్రచారాన్ని ప్రారంభించారు. ఏది ఏమైనా మరో వారం రోజుల్లో పార్టీ అభ్యర్థిపై క్లారిటీ రానుంది

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల పేదల సంక్షేమం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజల్లో విశేష స్పందన తెచ్చుకుంటున్నాయి. గతంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లేదా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పొందాలంటే కార్యాలయాలు, నాయకుల ఇళ్ల చుట్టూ తిరగాల్సి వచ్చేదని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. అయితే ప్రభుత్వ మార్పుతో వ్యవస్థ పూర్తిగా మారిందని, లబ్ధిదారుల ఇంటి వద్దకే చెక్కులు అందుతున్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశాల మేరకు గురువారం రాజంపేట మండలంలోని పలు గ్రామాల్లో చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక నాయకులు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఎటువంటి దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రజలకు చెక్కులు చేరడం పట్ల స్థానికులు ప్రభుత్వ తీరును ప్రశంసించారు. "మునుపు ఒక పని కోసం చేతులు కాలిపోయేవి%ా% ఇప్పుడు నాయకులే ఇంటికి వచ్చి చెక్కులు అందిస్తున్నారు" అంటూ పలువురు హర్షం వ్యక్తం చేశారు.అధ్యక్షులు సల్మాన్, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు వినోద్, మండల సీనియర్ నాయకులు జనరల్ సెక్రటరీ శంకరిగారి బాలరాజ్,సంజీవ రెడ్డి, సహాదేవ్,భీమరి శ్యామయ్య, స్వామి యాదవ్,షేర్ సింగ్, సట్టిగారి రవి, నర్సింలు, తుల రవి, లక్ష్మన్, నారాయణ, శ్రీధర్, బలెందర్, ప్రభాకర్, బీరయ్య,గ్రామాల అధ్యక్షులు శశికాంత్, చౌదరి రాజు, అనిల్ గౌడ్, సిద్దిరాం రెడ్డి, పూర్ణ చందర్, యాత్ అధ్యక్షులు భాస్కర్, మహేష్, డాకాగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన మద్యం షాపులు స్థల మార్పిడి కొరకు ఎమ్మెల్యేకు వినతిపత్రం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



మద్యం దుకాణాల స్థల మార్పిడి కొరకు కామారెడ్డి ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసిన దోమకొండ యువకులు. కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న మద్యం షాపులపై గ్రామస్తులు అభ్యంతరం చేశారు. కాబట్టి దోమకొండ గ్రామంలోని మద్యం దుకాణాలు ప్రస్తుతం ఉన్న స్థలం వద్ద గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . ఉన్న మద్యం షాపులు స్థలం వద్ద ప్రజలకు ప్రయాణికులకు ఎలాంటి రక్షణ లేదు, గతంలో ఈ రెండు మద్యం షాపుల వద్ద జరిగిన సంఘటనలు అధికారులకు తెలిసి కూడా కూడలి వద్ద ఉన్న జనావాసాల మధ్యన గ్రామ ప్రజలు ప్రయాణించి చోట పర్మిషన్లు ఇవ్వడం జరిగింది. ఈ కూడలి వద్ద గ్రామ మహిళలు, కాలేజీ విద్యార్థులు,స్కూల్ పిల్లలు ఆర్టీసీ బస్సులలో, ఆటోలలో, స్కూల్ బస్సులలో, ప్రయాణిస్తుంటారు ఈ మద్యం షాపుల వలన వాహన రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ప్రమాదాలకు గురిచేస్తున్నాయి . కావున ఈమద్య షాపులను జనావాసాలు లేని చోట ప్రజలకు అంతరాయం కలిగించని చోట ఊరి చివరన ఏర్పాటు చేయించేలా చూడాలని కోరుతున్నాము ఈ యొక్క విజ్ఞప్తి పత్రాన్ని దోమకొండ అధికారులైన ఎమ్మార్వో మరియు ఎక్సైజ్ సీఐ కామారెడ్డి ప్రజావాణి కలెక్టరేట్లో వినతి పత్రం ఇవ్వడం కూడా అందజేయడం జరిగింది ప్రభుత్వ అధికారులు సానుకూల స్పందన కనిపించక పోవడంతో. దోమకొండ యువత కామారెడ్డి శాసనసభ్యుల దృష్టికి తీసుకు తీసుకువచ్చారు. ఈ విజ్ఞప్తి పత్రాన్ని అందజేస్తూ విషయం పై కనీసం మీరైనా సానుకూలంగా దోమకొండ గ్రామంలో మద్యం షాప్ స్థలం మార్పు చేయాలని స్పందిస్తారని కోరుతూ ధన్యవాదాలు తెలుపుతునము. ఈ కార్యక్రమంలో వేణుమాధవ్, రాగుల నరేష్ గౌడ్, రాహుల్, ఎర్ర వెంకటేష్, రావుల శ్రావణ్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని తుమ్మనపల్లి గ్రామంలో గల శ్రీ శివ పంచాయతన పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా ధ్వజస్తంభ, శిఖరయంత్ర ప్రతిష్ట, శాంతి కళ్యాణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు శుక్రవారం గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షబంధనం, రుతిక్ త్వరణం, అలాగే శనివారం గోపూజ, యాగశాల ప్రవేశం, ద్వార తోరణ ధ్వజ కుంభపూజ, అగ్ని ప్రతిష్టాపన తోపాటు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే చివరి రోజు ఆదివారం ధ్వజస్తంభ శిఖరయంత్ర ప్రతిష్ట, శాంతి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకుడు రాఘవాచార్యులు తెలిపారు. అదే రోజు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకుడు రాఘవాచార్యులు, ఆలయ నిర్వహణ కమిటి కోరారు.

## అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రి తుమ్మలకు కౌశిక్ రెడ్డి వినతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరుతూ జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావును హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. శుక్రవారం మంత్రి తుమ్మలను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలసి, నియోజకవర్గ అభివృద్ధి అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పూర్తి చేయడానికి తగిన బడ్జెట్ వెంటనే కేటాయి ంచాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. ఇల్లంతకుంట మండలంలో భారీ వర్షాలతో రాచపల్లి నుండి బూజునూర్ గ్రామం వెళ్లే రోడ్డు, నాగంపేట నుండి రాచపల్లి వెళ్లే రోడ్డు, రాచపల్లి బ్రిడ్జ కూడా పూర్తి స్థాయిలో కుంగిపోయిందని, వెంటనే వీటికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ప్రధాన రహదారులు, కల్వల ప్రాజెక్ట్ నిర్మాణం, శాశ్వత మౌలిక వసతులు, హుజురాబాద్ స్కూల్ గ్రౌండ్ కీలక ప్రాజెక్టులు నిలిచిపోయా యని, హుజురాబాద్ సమగ్ర అభివృద్ధి కోసం కనీసం వెయ్యి కోట్ల నిధు లను మంజూరు చేసి, అనుమతులు పొందిన పనులతో పాటు పెండింగ్ పనులను పూర్తి చేయడానికి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్య ర్థలను మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి అభివృద్ధికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఆర్డీఓకు వినతిపత్రం

**- జర్నలిస్టుల పెండింగ్ సమస్యల పరిష్కరించాలి**

**సూర్య కరీంనగర్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా రెవెన్యూ అధికారి (ఆర్డీఓ)కి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు ఈ సందర్భంగా కోరారు. జర్నలిస్టుల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్న ఫెడరేషన్ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తరచూ తీసుకెళ్తున్న ప్రధాన సమస్యలను ఆర్డీఓ దృష్టికి తెచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక హైదరాబాద్‌లోని 1,000 మంది జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. అయితే, సుప్రీంకోర్టు తీర్పు కారణంగా సమస్య మళ్లీ మొదటికొచ్చిన నేపథ్యంలో, కొత్త విధానాన్ని తీసుకువచ్చి, హైదరాబాద్‌తో పాటు మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నివాసం లేని జర్నలిస్టులకు శాశ్వత ప్రాతిపదికన ఇండ్లు/ఇండ్ల స్థలాలను కేటాయించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఏడాదిన్నర కాలంగా సుమారు 25 వేల అక్రిడిటేషన్లు స్టిక్కర్లతో నడుస్తున్నాయని, పర్మినెంట్ కార్డులు లేకపోవడంతో విధుల నిర్వహణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి, కొత్త కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న దాదాపు 40 వేల హెల్త్ కార్డులు కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎందుకూ పనికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేయనున్న కొత్త హెల్త్ స్కీమ్ విధానాన్ని జర్నలిస్టులకూ వర్తింపజేయాలని, దీనికి సంబంధించిన కంట్రిబ్యూషన్‌ను మాత్రం ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రాన్ని అందజేసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కొమ్మెర తిరుపతి, జిల్లా నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, రమణ, భాస్కర్, మధు, రమేష్, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

